
సువర్ణపాత్ర.

గ్రంథకర్తలు,

రామనారాయణ కవులు



ప్రకాశకులు,

శ్రీ రామకృష్ణా బుక్కుడిపో,

ఏలూరు, కృష్ణాజిల్లా.

1923.

మొదటి కూర్పు 1000 ప్రతులు.

రామా ముద్రాక్షరశాల, ఏలూరు.

వెల 1-0-0

సుమతీదేవి డ్రామా

[illegible] రచింపబడియుండె [illegible] ... 1-0-0 మాత్రమే.

[illegible]

[illegible] ... మాత్రమే.

హరికథలు

[illegible]

శ్రీకృష్ణ రాయబారము [illegible] 0—10—0

సీతా కల్యాణం [illegible] 0—8—0

మేనేజరు:— శ్రీరామకృష్ణ బుక్‌డిపో,

[illegible]

సువర్ణపాత్ర.

(Spoiled by Drinking)

గ్రంథకర్తలు,

రామ నారాయణ కవులు.

ప్రకటనకర్తలు,

శ్రీ రామకృష్ణా బుక్ డిపో, ఏలూరు.

ఏలూరు,

రామా ముద్రాక్షరశాలయందు ముద్రితము.

1923.

 వెల 1—0—0.

పీఠిక.

ఈ కథ కల్పితము. త్రాగుడు వలనఁ జెడిపోవువానిం గూర్చి వ్రాయఁదలంచి యిట్లు వ్రాసితిని. సాధారణముగా మద్యపాని వేశ్యాలోలుఁడై యుండుటగూడ యుండును. ఆ కారణముచే నిందొక వేశ్యపాత్ర గూడ గల్పింపబడినది. దీనికి సువర్ణపాత్రయను నామమేలయని కొందఱు సందియ మందవచ్చును. సురాపానమున కలవాటు పడిన శివశంకరుఁడు త్రాగుట కొక సువర్ణపాత్ర చేయించుకొనఁగా, నాతనికి దెలియకుండ యతని భార్యయగు సత్యవతి యా పాత్రను దాచి, శివశంకరుఁడన్ని కష్టముల ననుభవించిన పిదప, బశ్చాత్తాప చిత్తుఁడై ప్రాణములు గూడ బాయుటకు సంసిద్ధుడైయున్న సమయమున, దెచ్చి జీవయాత్రను గడపుటకిచ్చిన కారణమున నీ పేరుంచబడినది.

ఇట్లు,
గ్రంథకర్తలు.

ఈ నాటకమునందు వచ్చు పాత్రలు.

శివశంకరుఁడు—బ్రాహ్మణుఁడు.

రామారావు—శివశంకరుని స్నేహితుడు.

సూర్యనారాయణ—బ్రాహ్మణుడు సుందరికి విటుడు.

పోలిశెట్టి—వైశ్యుడు.

ముకుందశాస్త్రి—శివశంకరుని ప్రాణసఖుడు.

స్త్రీలు.

సుందరి—వేశ్య.

నరహరి—వేశ్యమాత.

మనోరమ—సుందరిదాసి.

సత్యవతి—శివశంకరుని భార్య.



సువర్ణపాత్ర.



ప్రథమాంకము.

రంగము:— [మందిరములో సత్యవతి-ప్రవేశము]

సత్య:—(తనలో)

మ. అకటా! వాకిలియొత్తుగా నలికిన ♦ ట్లాకాశమున్ మబ్బు క్ర
మ్ముకొనెన్ జీకటి కప్పె దిక్కులఁ; నభం ♦ బున్వీడి తారాళి ధా
త్రికి నేతెంచె ననంగ నా మిణుగురుల్ ♦ రేగప్పెఁ బ్రాణేశుఁ డిం
టికి రాకుండెను గారణంబు నరయన్ ♦ లేకుంటఁ జిత్తంబునన్.

అక్కటా! ఇంతరాత్రియైనను నాథుండు గృహంబునకు రాలేదు. నేనేమి సేయుదును? సత్కుల ప్రసూతుఁడగు నీతఁడిట్టి దురుద్యోగమునఁ బ్రవేశించునని నేఁ గలనైనఁ దలంచియుంటినా?

సీ. నిరతంబు శ్రీమనో ♦ హరుచరణారవిం
దంబులమది నిల్పి ♦ తనరువాఁడు
సకలభాషావిశే ♦ ష రహస్యము లెఱింగి
విద్యాధికుండయి ♦ వెలయువాఁడు

పరిహాసము నక్కైన ♦ భావంబులో నెప్డు
బొంకఁదలంపక ♦ పొలుచువాఁడు
పరవధూగమనంబు ♦ పాపహేతువటంచు
హితులకుఁ దెల్పుచు ♦ నెనఁగువాఁడు
తే. గీ. అతిథులం బూజసేయుచు ♦ నలరువాఁడు
నాదుప్రాణేశుఁడకట దు ♦ ర్జనులమైత్రి
దగిలి సత్కులగౌరవ ♦ ధర్మములను
వదలియుండెను నేమని ♦ వగచుదాన

అక్కటా! ఈ పాడు సురాపాన మీయనకెట్లలవడినదో కదా! దుష్టజనమైత్రియేయిందులకుఁ గారణము. సురాపానమున కీయన యలవాటు పడినది మొదలు, కోపము వాగ్ధోరణి ప్రబలినది. ఆయన చిత్తవృత్తి ననుసరించి నేను ప్రవర్తించక పోయితినేని మొడలు దెలియక నన్నుఁ గొట్టుచుండును.

సీ. ఇట్టి దుర్వృత్తినీ ♦ కేలయనిన
మానడాయెనుగా నేనెంతో ♦ డాసిపలుక
మధుపానమదిమన ♦ మతదూష్యమని పల్క
జెవిఁజేర్పఁడాయెగాఁ ♦ జేరి వేడ
త్రాగుబోతులమైత్రి ♦ తగదంచు వచియింప
వినఁడాయెగా యెంతో ♦ వేడిఁమొక్క
పెద్దలార్జించిన ♦ విత్తంబు నశియించు
నని యెంచడాయెగా ♦ తనదు మదిని
తే. గీ. ఏమిసేయుదు నింకనే ♦ నెవరిఁజేరి
వేడుదాన ప్రాణేశు దు ♦ ర్వృత్తి మాని

పింపుమంచెంత చూచిన ♦ విభున సత్ప
థంబునంబెట్ట నేమియు ♦ దారిలేదు.

పూర్వార్జితంబైన ద్రవ్యమంతయు నానాటికిఁ తగ్గుచున్నది. నేనెంత బ్రదిమాలి చెప్పినను ప్రయోజనము లేకున్నది.

తే. గీ. విమలయశమున ధాత్రిపై ♦ వెలసినట్టి
వంశమున మఃశివపూస్తయై ♦ వరలుననుచు
దలఁపఁబడినట్టి నామనో ♦ ధవుఁడయకట
యిట్టివృత్తిలోఁ జొచ్చెనిం ♦ కేమినేతు.

అయ్యో! ఒక్కొక్క సమయమున నాథుఁడు గృహమునకే రాక సురాపాన మత్తచిత్తుఁడై సంగడీంద్రం గూడి యందందుఁ జరించుచుండును. ఈ త్రాగుడునకు నలవాటుపడినది మొదలు నా నాథుఁడు తన చరణసేవ నాకు మనస్ఫూర్తిగ నొసంగక యుండెను. (చప్పుడు విని) అడుగుల చప్పుడు వినవచ్చుచున్నది. నాథుఁడు వచ్చుచుండెను కాఁబోలు. (పరికించి) అడుగో ? నాథుఁడు.

చేతిలో సురాపాత్రతో

[శివశంకరుఁడు— ప్రవేశించును.]

శివ:— (తనలో) ఆహా ! ఈ సురాపానమహిమ అత్యద్భుతము కదా !

సీ. వివిధమార్గంబుల ♦ వెడలనీకుండగా
మానసంబొకరీతి ♦ మాటుపఱచు
సంతాపదావాగ్నిఁ ♦ జల్లార్చిహృదయాబ్జ
మున నపరిమితన ♦ మ్మొదముగూర్చు

చిత్తమందుననింత ♦ చింతయనెడిమాట
జేరనీకుండ ర ♦ క్షించిమించు
నట్టికార్యమునైన ♦ నింతలో జేయు దీ
క్షహృదయమందునఁ ♦ గలుగజేయు

తే. గీ. పిఱికివానికినైనను ♦ భీతిఁబాపి
ధైర్యమునుగూర్చి వెలయించు ♦ ధరణినహహ
మద్యమును వర్ణనముసేయ ♦ మనుజతతికి
దరముగాదనిచెప్పంగఁ ♦ దగునుగాదె.

నిశ్చయముగా దీనిని సురలు సేవించుటచేతనే సురయను పేరు వచ్చినది. ఆహా! నాచిత్తమిప్పు డెక్కడనో యున్నది. భూమ్యాకాశంబులు రెండును గాక, పైనింకొక ప్రదేశమున్నట్లు నాకంటికి గోచరమగుచున్నది. (ఇంచుక ముందుకు నడచును.)

సత్య:—(శివశంకరుఁనిఁ జూచి) మనోహరా! వచ్చితిరా! చీకటిగ నుండుటచే మీరింకను రాలేదని బెంగఁగొని యుంటిని. ఇంత యాలస్యమునకుఁ గారణంబేమియో యెఱుంగ వచ్చునా?

శివ:— ఏమి! నా యాలస్యమునకుఁ గారణం బడుగుచుంటివా? నీవు నాపై నధికారము వహించఁ దలంచితివా యేమి?

సత్య:—నాథా, క్షమింపుఁడు. చీకటియగుటచే నింత యాలస్యమునకుఁ గారణమేమని యడిగితిని. భర్తయెడల భార్య యీమాత్రపు స్వాతంత్ర్యమునకు నోచుకొని యుండదా?

శివ:—పురుషుల కనేక కార్యము లుండును. అనేక స్థలముల కేగుచుందురు. వాని నన్నిఁటిని గాంతలకుఁ జెప్పుచుండ వలయునా యేమి!

సత్య:—పోనిండు. ఎరుగక యడిగితిని. క్షమించి యిట గూర్చుండుడు.

శివ:—(ఆసీనుఁడై) ఒక్కచోటనే రెండుదీపములు వెలిగించితివేమి?

సత్య:—మీకంటికి కట్లగుపడుచుండెనేమోగాని యక్కడ వెలుగుచున్న దొక దీపమే. (శివశంకరుని చేతనున్న పాత్రనుజూచి) నాధా! అదియేమి?

శివ:—ఇదియా! సుధాపూరిత కాచపాత్రి. రమణీ! దీనిని నీవెప్పుడును చవిఁజూచి యెఱుంగవు. ఇంచుక త్రావిఁచూడుము. దీని మహిమ తెలియఁగలఁదు.

సత్య:—నాధా! లోకులచే నతినీచముగఁ బరిగణింపఁ బడుచున్న యీ సురను నంత మహిమ గలదిగా బలుకుటకు మీ చిత్త మెట్లు సమ్మతించినది?

శివ:—తరుణీ! జ్ఞానహీనులు దీనిని నీచముగఁ జూతురు. ఇందులోఁ గలిగిన మహిమ మఱి దేనియందును లేదు. సురలు దీనిని సేవించుట చేతనే మరణ రహితులైరి.

మ. మదిరాక్షీమణి! మానసంబును స్థిరం ♦ బై యుండగాఁ జేయు,సాం పాదవ్ సంతస మెంతయుంగొలుపు; లా ♦ వాక్కుంతయున్ బోవనీ యదు; ధైర్యంబునుగూర్చు; జిత్రమగు వా ♦ క్యస్ఫూర్తిగల్గించు;గ ష్టదశ్ దోచగనీయదీ సురయనర్ ♦ సామాన్యమే చూడఁగన్.

దీని యనుభవము నీకులేదు. మోక్షసాధా రోహణమునకీ సురాపానమే ప్రధమ సోపానము. ఏదీ! చిన్నది కాచపాత్ర యొకటి తెమ్ము. దీనినించుక సేవించి మహిమఁ గనిపెట్టుము.

సత్య:—నాధా! మీరు సేవించుచున్నది చాలక నన్నుఁగూడ యిట్టి దుష్కార్యా చరణమునందేల ప్రవేశపెట్టెదరు. (ఇంచుకయూర

కుండి) మీ పాదసేవకు రాలనగుటచేఁ జెప్పుటకు సాహసించు చుంటిని.

సీ. పదిమందిపెద్దలు ♦ సరసులగుణుఁడని
సంస్తుతించిన గుణ ♦ శాలివీవు
సకల భాషావిశే ♦ షరహస్యము లెరింగి
విద్యాధికుండన ♦ వెలసితీవు
ఇతరులకు సద్బుద్ధి ♦ నింపార జెప్పగా
జాలినమేటివి ♦ జ్ఞానివీవు
పూర్వార్జితంబైన ♦ భూరిభాగ్య
మనుభవించుచు భోగివై ♦ వెలసితీవు

తే. గీ. పరమధర్మంబు లన్నియు ♦ సరసియుంటి
వట్టినీవె యీరీతిని ♦ నఖిలజనులు
నవ్వహితుల గూడి మధుపా ♦ నంబునందు
దగిలి వర్తించుచుండుట ♦ ధర్మమగునె.

నాథా! విఖ్యాతికెక్కిన భూసురవంశంబున జన్మించిన మహనీయుఁడవు. సమస్త శాస్త్రముల నభ్యసించిన వాఁడవు. ఇట్టి యధర్మకార్యమునందు వర్తించుచుండిన నేనేమందును?

శివ:—నే నొనర్చిన యధర్మకార్య మేమున్నది?

సత్య:—ఇంతకంటె నేమికావలయును?

సీ. మతవిరుద్ధంబైన ♦ మధుపానమును ద్రావ
నలవాటుసేయుట ♦ యఘముగాదె
కడుఁగోతగాఁజూడగాఁ ♦ బడు వెలియాండ్ర
వీధులం దిరుగుట ♦ వెట్టిగాదె

అనఘులెల్లరు పరి ♦ హాసమాడంగ దు
ర్జనమైత్రినుంట దో ♦ షంబుగాదె
పెద్దలిచ్చినయట్టి ♦ విత్తమెల్ల వ్యయము
సేయుటయయ్యది ♦ చేటుగాదె
తే. గీ. కటకటా యిట్లుసమధిక ♦ జ్ఞానివైన
నీవె సేయుచుండిన నింక ♦ నేమిసేతు
నీకుఁ జెప్పెడిదానవా ♦ నేను నాథ
వలదు నీవీపనులు సేయ ♦ వలదు వలదు.

శివ:—తరుణీ! నే నెట్లున్న నేమి? నాకొకరు పెట్టవలసిన యవసరము లేదు. అదియును గాక నే నెవ్వరికిని నేవిధమయిన యపకారమును జేసి యుండలేదు. నేను వెచ్చించునది నాధనమే.

సత్య:—ప్రాణేశ్వరా! ఇదియా మీరుచెప్పు ప్రత్యుత్తరము. నా పలుకులు సావధానముగఁ జిత్తగింపుడు. మీరు దుర్జనసహవాసంబునం జేసి యిట్లగుచుంటిరి. కాకున్న మీరుగాని మీ పూర్వులుగాని యిట్టి వేషముల వేసియుండిరా? అయ్యయ్యో! ఈజుట్టేమి? చేతికి నింపుగా ముడివడు శిరోజముల గోయించి దొరలరీతి సిట్లుంచుట మనకు ధర్మమా?

శివ:—(నవ్వుచు) ఈకాలమున మగవారి జుట్లన్నియు బ్రాహ్మణ వితంతువుల శిరముల కెక్కుచున్నవి.

సత్య:—నాథా! నీవనినట్లు కాలమట్లే యుండిపోవుచున్నది. అయినను మన కొకరితోఁ బనియేమి? మీ పెద్దలెవ్వరైన నిట్లు సురాపానము చేసియుండిరా? అక్కటా! అతినీచమగు నీయలవాటు మీకెట్లు గలిగినదో కదా! లోకము పరిహాసము సేయుననియైన దలంప కుంటిరేల?

శివ:—నారీ! ఇంతకును నీవుచెప్పునది సురాపానము నింద్యమనియా. చాలు, జాలు.

సీ. సురనుసేవించిరే ♦ సురవైరి దేవతా
తతియను వాక్యంబు ♦ దలఁపలేదొ
చిత్తజాడ్యాచల ♦ చ్ఛేదనదంభోళి
యిదియనుమాటను ♦ నెఱుఁగలేదొ
అమృతమునకున్నై సు ♦ రాసురుల్ పోరుచో
విలసిల్లెనిదియని ♦ వినఁగలేదొ
మాధవుఁ డాదిగ ♦ యాదవుల్ దీని సే
వించినమాట నా ♦ లించలేదొ

తే. గీ. తగునె మధుపానముకడు నిం ♦ ద్యమనిపలుక
దీనిమహిమంబు నీకేమి ♦ తెలయునబల
జనుల సంతతసంతోష ♦ జలధిముంచ
దగినవస్తువు సురకాదె ♦ జగతియందు.

దీని సంగతి తెలియక నీవేమో వెఱ్ఱిపలుకు లాడెదవు. భగవద్ధ్యాన మొనరించువారికి మధుపానము ముఖ్యముగనుండవలెను. చిత్తమును నస్వాధాచలింపనీయదు. మోక్షమంతయు నిందులోనేయున్నది. వేయేల? ముక్తికాంతా సంగమంబునకీ మధుపానమే తార్పులాడి. నిట్టుల ప్రకాశము, వేమనయోగి మొదలగు వారందఱును దీనిచేతనే కృతార్థులైరి.

సత్య:—నాథా! ఆమహాత్ములకు మనవారే యీకళంకము దెచ్చి పెట్టిరి. అయినను వారియొద్దనున్న మహత్త్వ మనయొద్ద గూడ నుండవలెను గదా!

శివ:—దారికి వచ్చితివి. ఈ సురాపానము మానవుని చిత్తమును నొక్కరీతిగా భగవంతునిపై నిలుపును. దానిచే భక్తుఁడై భగవంతుని వశము చేసికొనును. అప్పుడు మహాత్మునకేమి కొదవ.

సత్య:—ఇట్టి వాక్యములాడుచున్న మీకు నేనేమని చెప్పఁగలను. సురాపానము వలన భగవంతుఁడు వశ్యుఁడగునా ?

శివ:—మున్ను సురగురుఁడగు శుక్రాచార్యుఁడు సురను సేవించుట వట్టి తనమే యందువా ?

సత్య:—నాథా ! ఆశుక్రుఁడు సురాపానమత్త చిత్తుఁడై యున్న సమయమునం దేకదా, యతని యొద్దకు మృతసంజీవనివిద్య గ్రహించుటకు వచ్చిన బృహస్పతి పుత్రుండగు కచుని రాక్షసులు చంపి కాల్చి యామునిని సురలోగలిపి యా శుక్రునిచేఁ ద్రావించిరి. తరువాత నదియంతయును శుక్రుఁడెఱింగి తన మహిమమున గచుని బ్రదికించి నాటినుండియు సురాపానము దోషముగ శపించెను.

శివ:—అది నిశ్చయముగా శుక్రుఁడు చెప్పినమాటకాదు. అందఱును సురాపానము చేయుదురేమోయని భయపెట్టుటకుఁ బురాణకారులు కల్పించిన శాపమేయది. కాకున్నచో సురాపానము నింద్యమగుటయేమి ? (ఇంచుకయూరకుండి) ఆహా ! ఇప్పుడు నేనెక్కడనుంటినో నాకుఁదెలియకున్నది. అదిగో ! నా చిత్తమిప్పుడు భద్రగిరిరామునిపై కేగుచున్నది. ఆహా ! ఏమియుత్సవము. శ్రీరామనవమినాఁడు భద్రాచల శ్రీరామచంద్రుని దర్శించి తీరవలయును. ఆ దివ్యమంగళ విగ్రహము దిలకించుటకే రెండుకన్నులును జాలకున్నవి. (భార్యంజూచి) అటు చూడుము.

సీ. జలజాప్తకులమణి ♦ జామాతయైయొప్పె
ననుచుమనుజనకుండు ♦ హర్షమంద
శ్రీదేవికినయైన ♦ సీతకుదగిన భ
ర్తయనుచుఁ దోడికాం ♦ తలుతలంప
తగినసంబంధ బాం ♦ ధవ్యమనుచుఁబంక్తి
రథభూపుచిత్తంబు ♦ రంజిలంగ
అలవసిష్ఠుఁడు మొద ♦ లైన మునీంద్రులు
చేరి ముదముననా ♦ శీర్వదింప
తే. గీ. శివధనుర్భంగ మెట్లైన ♦ జేసి సీత
బెండ్లియాడంగ వచ్చిన ♦ పృథ్వీపతులు
సిగ్గుచే నిజపురముల ♦ జేరఁబోవ
రాఘవుఁడు నేఁడు కల్యాణ ♦ రాము డయ్యె.

వహ్వా ! ఏమి యుత్సవము. ఈ పుణ్యమంతయు రామదాసుది. పూర్వము తానీషాయొద్ద భద్రాచలము తహశీలుదారుగనున్న రామదాసు కట్టించినదే యీ యాలయము. ఈ ప్రాకారములు ఈ గోపురములు, (ఇంచుక యూరకుండి) శ్రీరామ కల్యాణ సమయమున నావేశ్య లెట్లాడుచున్నారో ! ఓహో ! వారి యభినయము వర్ణనాతీతముగ నున్నది. నాయకురాలు గుంటూరు రంగనాయకి యూ యేమి ? ఇది మొన్న జమీందారుగారు దీనికి వసంతోత్సవ సమయమున స్వహస్తములతో రంగు పూసినారు. దీనిముఖము జూడఁగనే నేను మన చరిత్రలో చదివిన,

మ. అతఁడా వాతపరంపరా పరిమళ ♦ వ్యాపారలీలన్ జనా
న్వితమచ్చోటనె చేరఁబోయి కనియెన్ ♦ విద్యుల్లతావిగ్రహాన్

శతపత్రేక్షణఁ జంచరీకఁ జికురన్ ♦ జంద్రాస్యఁ జక్రస్తనిన్
నతనాభిన్.................. ♦ నారీశిరోరత్నమున్.

అను పద్యము జ్ఞప్తికి వచ్చుచున్నది.

సత్య—(తనలో) ఈయన వాగ్ధోరణి యధికమైనది. నే నీ సమయమున నేమి చెప్పినను చెవికెక్కదు. శౌరా! ఈ మద్యపాన మెంతపనిఁ జేయును?

మ. ఒకవేళన్ దనుతానెనవ్వగను జే ♦ యున్; శోకమున్ బొంద నిం
కొకవేళన్ బొనరించు; నొక్కతరిఁ జే ♦ యున్ గోపిగానింకనొ
క్కొకకాలంబున దుష్ప్రలాపిగను జే ♦ యున్ మద్యపానంబులో
యొక గ్గకొందుర దేమి కారణమొ యా ♦ హా! వీనిభావింపకే.

ఈయనకు నెమ్మదిగా భోజనముపెట్టి శయనింపఁ జేయవలయును. (ప్రకాశముగా) నాథా! ప్రొద్దుపోయినది, భోజనమునకు లెండు.

శివ:—భోజనమా! నీ వెవరవు?

సత్య:—నేను మీ యర్ధాంగిని. మీచరణ సేవకురాలను.

శివ:—ఓహో! అవునవును. నా గృహదేవతవు మఱచిపోయితిని.

సత్య: నెమ్మదిగాలేచి మఱి గట్టుకొనుఁడు. (లోపలికి తీసికొని పోవుచున్నది.)

రంగము.—2 [శివశంకరుని గృహము, ప్రవేశము, శివశంకరుఁడు.]

శివ:—(తనలో) మధుపానమున కుపయోగించుటకు సువర్ణపాత్ర సేయుమని చెప్పి, యందులకుఁ దగిన బంగారము నొసంగి నేటికి మాసము దినములయినను నావీరాచారి యింతవఱకును దానిం జేసి తీసికొనిరా డయ్యెను.

తే. గీ. రజకుఁ డుతుకఁగఁ గొన్న వ ♦ స్త్రములు విశ్వ
కర్మ చేయఁగాఁ గొన్న న ♦ గయును; ఋణము
గొన్న ధనమును నిచ్చెద ♦ మన్ననాఁటి
కీయబుద్ధి జనించ ద ♦ దేమికతమొ

[ప్రవేశము:— సూర్యనారాయణ]

సూర్య:— (తనలో) నిశ్చయముగా నాసుందరికి నాయందెంతో వలపు కాని యప్పుడప్పుడు దాని తల్లియగు నరహరి కారణమున నన్ను ధనమునకై బలవంతపెట్టుచుండును. నాశక్తి వంచన లేకుండ వీలగునంత వఱకు నేనో అంతయుఁ గలుగకుండఁ జూచుచునే యున్నాను. అదియేమి కారణమోగాని, వారము రోజులనుంచి యావృద్ధ వేశ్య నన్ను ద్రవ్యమునకై గ్రహము బాధించు విధమున బాధించుచున్నది. ఇదిగో! అదిగో! యని నేనును గాలము వెళ్ళఁబుచ్చుచుంటిని. ఇంక నెట్లయినఁ గొంత యైన సొమ్మీయక యున్నచో గౌరవము దక్కదు. ఇప్పుడు నేనేమి సేయుదును. ఈ శివశంకరుని నేనేవిధముగా ఋణ మడుగుదును.

సీ. మొన్ననేకద రెండు ♦ పుస్తెకరమునకు
బందుపోలము ఖర్చు ♦ పఱచినాను
కట్టంబునకుఁ బెండ్లి ♦ కాలమందిచ్చిన
యంటు మామిడితోట ♦ యమ్మినాను
పూర్వార్జితంబైన ♦ పూరికొంపను గూడ
వెలస్వల్పమున కిచ్చి ♦ వేసినాను
అల విజయదశమి ♦ కర్తవారిచ్చిన
హేమపాత్రను విక్ర ♦ యించినాను

తే. గీ. చేతిమురుగులు తోడాలు ♦ చిగురుబోడి
పట్టుచీరకుఁ దాకట్టు ♦ బెట్టినాను
తుదకు గడియారమునకుండి ♦ ముదముగూర్చు
గొలుసునుంగూడ నమ్మితి ♦ గలికి కొఱకు.

(ఇంచుక యూరకుండి) ఎట్లయినను రెండు మూడు దినములలో సుందరికి సొమ్ము తెచ్చి యిచ్చెదనని చెప్పితిని. (ఆలోచించి) కానిమ్ము. ఇప్పుడీ యాలోచనయేల ? శివశంకరుఁడు తక్కిన గుణము లెట్లుండినను సరసుఁడు. (శివశంకరుని సమీపించును).

శివ:—ఓహో! సూర్యనారాయణమూ యేమి ! హితుఁడా ! రమ్ము. ఇటుఁ గూర్చుండుము.

సూర్య:—(ఆసీనుఁడగును).

శివ:—సూర్యనారాయణా ! నీ వేదియో కార్యార్థమై వచ్చితివని తలంచెదను.

సూర్య:—విశేష కార్యమేమియును లేదు.

శివ:—ఏదియైన నెఱుంగఁ వచ్చునా ?

సూర్య:—సరిసరి నీకొఱకు రుదెంచి వచ్చినవని చెప్పకుండనే పోవుదునా.

శివ:—మిత్రమా ! అడుగుటకు మఱచితిని. నిన్నుఁ జూచినంతనే జ్ఞాపకమునకు వచ్చినది. ఈ మధ్య ననవసరముగా రెండువందల రూప్యములు నష్టమైనవని వింటిని. అది నీకొక మహాత్ముఁడీయు మిత్రుని వలన సంభవించినదని వింటిని. నిజమేనా ?

సూర్య:—(తనలో) ఈ సంగతి యీతనికిఁ గూడఁ దెలిసినది. (ప్రకాశముగా) శివశంకరా ! జరిగిన దానికి విచారించినందు వలనఁ బ్రయోజన మేమున్నది. స్నేహమునఁ జేసి నా మిత్రుఁడగు

హనుమంతరావు నాకొఱకుఁ దానొకచోట దనపేరనే పత్రము వ్రాసి యాసొమ్మును దెచ్చినాఁడు. అట్లుండా సొమ్మును నాకై తెచ్చుచున్న సంగతివిని నాతో నింతకుపూర్వ మెక్కువమైత్రితో వర్తించుచున్న యాతురుష్కుఁడు దారియందు గాచి హనుమంతరావు చేతనున్న యా ద్రవ్యమును బలవంతముగఁ గొని పోయినాఁడు. దానివిషయమై నేనుతగినచర్య దీసికొనక, నాకై తెచ్చిన కారణమున యాధనము హనుమంతరావునకు నేను పూర్తి చేసితిని.

శివ:—మిత్రమా! రసికతా ప్రకటనార్థమై కర్తపురము నుండి "అమ్మాడు"అను నామాంతరము గల సుందరియను వేశ్య యువతిని దెచ్చి యుంచితివని వింటిని. దానికేమి, సంతోషమేకాని, నీ వెంటనెప్పుడును దిరుగుచుండు హితులు మాత్రము నిష్కల్మష హృదయములతో లేరనివింటిని. వారునీచేత ధనము ఖర్చుపెట్టించుటకును వారి స్వలాభము జూచుకొనుటకును, నిన్ననుసరించి తిరుగుచుండిరని నీవు గ్రహించియే యుందువు.

సూర్య:—శివశంకరా! ఆ స్నేహితుల విషయమై మొదటనాకుఁ దెలియలేదుగాని, క్రమక్రమముగాఁ దెలిసినది. అంతట నెమ్మదిగా వారిమైత్రినిఁ జాలించితిని.

శివ:—వుయ్యూరు ప్రాంతముననున్న పొలము నీవు విక్రయించెదనన్న సంగతి నాకుఁ గొంతమైనను దెలుపక జేసియుండవైతివి. పత్రమునందు మాత్రము మూడువేల రూప్యములకు విక్రయమని వ్రాసికొనిరనియు, క్రయదారునియొద్ద నీవు పన్నెండు వందలరూప్యములు మాత్రమే పుచ్చుకొంటివనియు, ఆసొమ్మై

సను నీకుఁ బూర్తిగారాక, నీవెంటనున్న స్నేహితులు కొంత కైంకర్యము జేసిరనియు వింటిని. ఆ సొమ్ములో మాత్రము నీవు వేశ్యకై రంగరాయుని యొద్దగొన్న పట్టుబట్టల ఖరీదు నాలుగువందల రూప్యములు మాత్రము ఖర్చుగనిపించు చున్నది.

సూర్య:—కొన్నికొన్ని చిల్లర ఋణములఁగూడ దీర్చితిని. (తనలో) ఈతఁడిప్పుడీ సంగతులన్నియు ననవసరముగా నెత్తుచున్నాఁడు నేనిప్పుడీతనిని ఋణము కిగిచచో నేమైన సంశయించునేమో (ఆలోచించి) కానిమ్ము మాగ్రామమున నింకను నాకున్న పొలమున మూఁడు యకరముల ఖండము విక్రయింపఁ దలంచి తినని చెప్పెదఁ గాక.

శివ:—మిత్రమా! నేనివి యన్నియు నడిగితినని నీవు మఱియొక విధమునఁ దలంప వలదు సుమా!

సూర్య:—అట్లెన్నటికిని, దలంపవలదు.

శివ:—ఆమాటల కేమి? ఇప్పుడు నీవు వచ్చినపని యేమి?

సూర్య:—మాగ్రామమున నాకున్న మూఁడు యకరముల పల్లపు భూమి విక్రయించ దలంచితిని ఈ విషయమున నీవేమైనఁ జూచెదవేమో యని వచ్చితిని.

[రామారావు-వీరాచారితోఁ బ్రవేశించును]

శివ:—(రామారావును జూచి) వీరాచారిని తీసికొని రాగలిగితివి. (వీరాచారినిఁ జూచి) మొత్తముమీద యేవస్తువు నైనను ననుకొన్న దినమునకుఁదెచ్చి యియ్యవుకదా!

వీరా. — పంతులు గారూ ! మీరట్లనిన నేమందును. ఈగిన్నెకు నగిషీ చేయుట యాలస్యమైనది. చూడండి సామాన్యపుపని పట్టిన దనుకొనిరేమో !

(సువర్ణపాత్ర నిచ్చును.)

శివ:— (చూచి) ఆలస్యమైనను పని బాగుగనే యున్నది.

వీరా:— మజూరి చాలదు.

శివ:— దానికేమిలే. తరువాత చూచవచ్చును.

రామా:— వీరాచారీ ! నీవు సాయంసమయమున రమ్ము.

వీరా:— మంచిది. (నిష్క్రమించును)

రామా:— (సూర్యనారాయణ నుద్దేశించి) ఇదుగో ! సూర్యనారాయణ యేదియో పనిమీద వచ్చినాడే.

శివ:— ఈతనికిఁ దన గ్రామమునయున్న మూడు యకరముల భూమిని నమ్మునట. మనము పుచ్చుకొందమా ?

రామా:— నీకు పొలముమీద మనసు పుట్టిన దేమి ?

శివ:— వీలుగనున్నచో మనము గైకొందము.

రామా:— సరే. ఈవిషయము రేపాలోచింతముగాక. (సూర్యనారాయణను జూచి) మిత్రమా ! అమ్మదలంచినచోఁ గొనువారనేకు లుందురు. కాని యొక్క విషయము మాత్రము సంశయము. వెనుక నీవు పొలము విక్రయించి నప్పుడు నీవు యుక్తవయస్కుడవు గావనునంగతి యొకటి వచ్చినది. ఈ విషయమై మనము పూర్తిగ నాలోచింప వలసియున్నది.

శివ:— రేపు చూచెదను.

సూర్య:— (తనలో) ఓహో ! ఈయాటంకము గలిగిన దే.


రామా:—శివశంకరా! నేనింకను భోజనము సేయలేదు. పోయి వచ్చెదను, (సూర్యనారాయణతో) మిత్రమా! రమ్ము. (ఇరువురును నిష్క్రమింతురు.)

శివ:—(సువర్ణపాత్రను జూచుకొనుచు) వీరాచారి తన నేర్పంతయు నీ గిన్నె చేయుటలోఁ జూపినాఁడు.

తే. గీ. మహితసత్కవి రచనా చ ♦ మత్కృతియును
ప్రౌఢిఁజూపించు నగసాలి ♦ పనితనంబు
చిత్రకారుని శక్తియుఁ ♦ జెప్పఁదరము
గాదు; జగమున్సృజించిన ♦ కర్తకైన.

ఈపాత్ర నా సంతోషమునకుఁ దగినట్లున్నది. ఇది నాభార్యకుఁ జూపెద గాక! (నిష్క్రమించును.)

ఇది ప్రథమాంకము.





సువర్ణపాత్ర.

౨౦



ద్వితీయాంకము.

రంగము:—[సుందరి గృహము:-ప్రవేశము: సుందరి-నరహరి.]

నర:—అమ్మాయీ! నీకు నేనెంత చెప్పినను బ్రయోజనములేదు.

తే. గీ. బిచ్చగానికిఁ గొఱయయినారు ♦ వెలనెలంది
కొఱకు విటుఁడనంచును గను ♦ లోద్భవుఁడు
వ్రాసినా యెచ్చటనునైన ♦ వారిజాక్షి
వినకయుంటివి నామాట ♦ వెఱ్ఱి వగచు.

ఆ కత్రపురములో నేదోవిధముగా సుఖముగాఁ గాలము గడుపుచున్న మనలను ఆ సూర్యనారాయణ నీ విజయపురమునకుఁ జేర్చినాడు. సరే దానికేమి! చేర్చినందుకుఁ దన యొద్దనున్నంత వఱకేదోవిధముగా నిచ్చినాడు. ఆతని యొద్దనున్న ధనమంతయు నయినది. ఇంక నాతనిని మనము బాధించినందు వలనఁ బ్రయోజనము లేదు. ఇక నాతనికి నెమ్మదిగా స్వస్తి చెప్పినఁగాని వీలుపడదు. ఎంతవఱకని నాతని నమ్ముకొని యుందుము. అదియునుగాక, మొన్న రాఘవ

రావు అను ఆ బ్రాహ్మణ కుఱ్ఱవాఁడేదో పనిమీఁద మేడమీఁదవున్న "నరసింహాము" కొఱకు వచ్చి, నీతో మాట్లాడఁగా అనుమానపడి మన యింటికెవ్వరు రాకూఁడదని వెఱ్ఱికేకలు వేసెను. వేశ్యలమగు మనమొకరి యాధీనము క్రిందఁ బడియుండు నవసరమేమి వచ్చినది. ఇంక నీ వీతని విషయములో నుపేక్ష సేయ వలదు. ఈ దినమున నీ వాతనితోఁ గట్టిగాఁ జెప్పకుంటివేని, నేనే జెప్పెదను.

సుంద:—అమ్మా! నేనును నీవు చెప్పిన విషయమును గూర్చియే యాలోచించుచున్నాను. కాని, నావిషయమై యంతధనము వెచ్చించిన యాతని కింతత్వరలో యుదాసీనఁ జెప్పుటకుఁ గొంచెము సంశయించుచున్నాను.

తే. గీ. వెలవెలదియే యగునుగాక ♦ వలపుచేత
దనకునై లెక్కలేనట్టి ♦ ధనము వెచ్చఁ
జేసినట్టి విటుని నిట్లు ♦ జేసెన నెడి
నడికి నొక్కింత మదిలోన ♦ జడియుచుంటి.

సీ. అలవినాయక చవి ♦ తంను వచింపఁగా
మెచ్చఁగాఁ గాసులం ♦ దిచ్చినాఁడు
కట్టచీరలకునై ♦ కడునల్కబూనఁగా
బాలమమ్మి ద్రవ్యంబు ♦ బోసినాఁడు
గౌరీవ్రతంబన్న ♦ కడుమోదమునుబూని
వేశ్యవిందులు జరి ♦ పించినాఁడు
సంకురాత్రియటన్న ♦ సరసులు తలవంచ
గుప్పగా ధనమును ♦ గుఱిపినాఁడు

తే. గీ. ఎప్పుడెయ్యది కోరిన ♦ నప్పుడెచ్చి
యైన బహువిధంబులనన్ను ♦ నరసినాఁడు
ముందువెనుకల నరయక ♦ పొమ్మటంచు
వానితోనెట్లు బల్కుదు ♦ భయము విడిచి.

నర:—బాగున్నది. ఇటువంటి భయము, సంశయము, నున్నచో మన వృత్తి సాగునా? మన వృత్తికి ముఖ్యసాధనము మొగమోటము లేకుండుటయే.

ఉ. ఒక్కని బిల్వనౌను మఱి ♦ యొక్కనితోడ రమింపనౌను నిం
కొక్కనిఁజేర్పనౌను మఱి ♦ యొక్క శయాతలమందు నింటిలోఁ
ద్రొక్కఁగదిన్ ధనార్థమయి ♦ వారసతీమణియిట్లు జేసినఁ
దిక్కులఁగీర్తి డిండిమ ప్ర ♦ తిధ్వనులీయఁగ మ్రోగుఁబుత్రికా.

ఇంకను నీవు చిన్నదానవు. దీపముండఁగనె చక్కఁబెట్టుకొనవలయునని పెద్దలు చెప్పినారు.

తే. గీ. వయసు ముదరకమునుపె ద్ర ♦ వ్యంబుగూర్చి
యుంచి వార్ధకంబున గాల ♦ మొక్కరీతి
సుఖముగాఁ బుచ్చవలె గాదె ♦ సుదతిమనము
తలనెరసెనేని యెవ్వాఁడు ♦ దగులుమనల

నీ వతనితోఁ జెప్పుటకు సంశయముగా నున్నచో నా పనికై నన్ను విడువుము. ఇంకవీనివలన మనకులాభము లేదు. ఈతఁడు తనకున్న పొలము మొదలగునవి విక్రయించి బాల్యచాపల్యమున మోహమున బడి నీ కిచ్చుచున్నాఁడుఁగాని, యార్జనశక్తి యేమియులేదు. రసికుఁడా యన్నయట్టి రసికతయేమియు లేదు. ముక్కుపచ్చలారని నిన్న కున్నటి కుంక. గౌరవమేమయిన నున్నదా! అదియును లేదు. లభ్యైసాహెబు

వలెనొక గుడారుకట్టుకొని పోవునప్పు డీతని యనుచరులగు మహామ్మదీయమిత్రులు, పదిమందిలోనైనను "అరే! వుయ్యూర్ పంతుల్" అని కేకలు వేయుచు బిలుచుచునుండుట నీవెన్నిసారులు వినలేదు? పోనిమ్ము ఏ గంగలోఁ గలిసిన మనకేమి? మనకు ద్రవ్యమే ప్రధానము. కొందఱు అదియు నెలదినములనుండి పూజ్యమైనది. ఇంటి అద్దెకే యీతఁడదిగో యిదిగో యని చెప్పుచున్నాడు పోఁగామిగిలినది యీతని గాత్రములో నింకను కొద్దిగా పొలయున్నది అది విక్రయించుగాక! ఆసొమ్ములో యీతని వెంట దిరుగు మష్టచతుష్టయము కొంత పెరుమాళ్ళారగింపు చేయును. మిగిలినది బాకీలకు పోవును. సున్నకు సున్న హాళ్ళికి, హాళ్ళి. ఆతఁడు మిగుఁలును ప్రతి ఫలరహితముగ నీవాతనిని రానిచ్చుచుందువా చక్కఁగ వచ్చి పోవుచుండును. అందుకేమియు లోపముండదు. కాని మన వేశ్యలలో నెవ్వరును ప్రతిఫలాపేక్ష లేక యిట్టి కార్యములకు దొరకొనరు. ఒకవేళ నీవు "సింహాయి" విషయ మడిగెదవేమో! అది యంతయు మాయ. ఆబ్రాహ్మణునియందు దనకు "మోజ" నియు. నతనిని దప్ప నితరులను జూడదనియు వారు వీరను కొందురుగాని యది వట్టి కల్ల. అట్టి బెట్టు సరిమాటలఁ జెప్పుచున్నచో విశేషముగా ధనమిచ్చి యెవ్వరైనవత్తురని దాని యభిప్రాయము. మన మెన్నిసారులు యెవరో ప్లీడరుగారు దీని యింటికి వచ్చుట చూచినాము.

(సూర్యనారాయణ — ప్రవేశము.)

సూర్య:—(తనలో) ఎక్కడకు వెళ్ళినను, నీవు యుక్తవయస్కుడవు కావు. నీకు విక్రయించుటకు హక్కు కలదో లేదో యను సంశయము బాధించుచున్న దని ప్రతివారును చెప్పసాగిరి. ఇంతకు

మున్ను నేను కొన్ని పొలములు విక్రయించిన సంగతినిగూర్చి చెప్పినను నే నమ్మఁదలంచిన భూమిఁ గొనుటకు వారేదో యాటంకము గలిగించుచునే యుండిరి. పోనిమ్ము. ఈపురమున గాక మఱియొక పురమునన్నైనను నీ విషయమై యాలోచింప వలయునని, నర్సారావుపేట హనుమంతరావును వెంటబెట్టు కొని వెళ్ళగా నక్కడవారు భూమిఁగొను విషయమై తరువాత నాలోచించెద మనియు, ప్రస్తుతము వారము దినములలో రెండు మూడు వందల రూపాయలు తాకట్టుమీద నిచ్చెదమనియు, నదియున్నైన హనుమంతరావు మధ్యవర్తిగానుండి యాతనిపేరఁ గూడ పత్రము వ్రాయవలయుననియుఁ జెప్పినారు.

తే. గీ. ఏయుపాయముచేనైన ♦ వృద్ధవేశ్య
కాగ్రహం బొదవకమున్నె ♦ యానినవిత్త
మీయవలె లేకయున్నన ♦ న్నిల్లు వెడల
నడపుటయె సత్యమని మదిన్ ♦ దలఁచువాఁడ.

(ఇంచుక యూరకుండి) ఎట్లో నాలుగు రోజుల వఱకును నెమ్మదిగాఁ గాలయాపనము సేయుచు భూమి విక్రయమునుగూర్చి యింకను నాలోచించెద గాక. (నెమ్మదిగా ముందుకు నడచును.)

నర:—(సూర్యనారాయణను జూచి) ఓహో! అల్లుడుగారా! దయ చేయుండి.

సూర్య:—(తనలో) ఈ వృద్ధవేశ్య యిచ్చటనే యున్నదే!

తే. గీ. ఫలమహీరుహంబులముందు ♦ పరలు ముండ్ల
కంచెలవితాన; నృపగృహం ♦ గణముముందు
భటులచాడ్పున, నుందురు ♦ వారసతుల
గృహములందుఁ గ్రూరమతులౌ ♦ వృద్ధసతులు.

విటులపాలిటి కీవృద్ధవేశ్యలు మృత్యుదేవతలని చెప్పనొప్పు. (ప్రకాశముగా) ఎన్నఁడునులేని దయఁ జూపుచుంటివి. కారణమేదో యుండవలెను.

నర:—మీయందు మే మెప్పుడయిన నన్యథా చరించితిమా! యేమి? (సుందరినిఁ జూచి) ఏమే! పంతులుగారువచ్చి నిలఁబడి యుండఁగా నీవు లేవవు. ఇంతవఱకు మర్యాద తెలియలేదు.

సుంద:—వారి గృహములో నేను వారికి మర్యాద చేయవలయునా? (సూర్యనారాయణనుజూచి) ఈలా దయచేయండి.

సూర్య:—(కూర్చుండును.)

నర:—(తనలో) ఈతని మొగము "సంతకు" వెళ్ళివచ్చినట్లే యున్నది. దీనింజూడ సొమ్మెక్కడను సానుకూల పడలేనివిధము తోఁచుచున్నది. (ప్రకాశముగా) అల్లుడుగారు మిగుల విచారించు పగిది చూపట్టుచున్నది.

సూర్య:—(తనలో)

తే. గీ. ఆవలించిన ప్రేవుల ♦ నరయఁజాలు
వృద్ధ; యిది, నా మొగముఁజూచి ♦ యిట్టె యెఱుగజాలె
నా దీనభావంబు ♦ సమయమునకు
నేమి వచియించువాఁడను ♦ నేమిదారి.

ప్రస్తుతము దీని కాగ్రహ మొదవకుండ నేదోవిధముగాఁ జెప్పవలెను. (ప్రకాశము) నరహరీ! నీవు సామాన్యవు దానవుకావు. ముందుకాళ్ళకు బంధములేయ జూచుచుందువు.

నర:—ఎంతమాట సెలవిచ్చితిరి. మీ వేళాకోళపు మాటల కేమిగాని మీరు వెళ్ళిన పనియైనదా?

సూర్య:—ప్రస్తుతము కాలేదు. కాని నాలుగైదు దినములలో నగును. అన్ని యేర్పాటులును జేసి వచ్చితిని.

నర:—రెండుమాసముల నుండియు మీరు చేయుని యేర్పాటేలేదు. మామూలమున మీకుఁ జాలకష్టముగ నున్నది. ఈ విషయమునుగూర్చి నేనిదివఱకే సెప్పియున్నాను. ఇట్టి సందర్భములు మీకు నేను చెప్పలేక చెప్పుచున్నాను. మిమ్మునమ్మికొని యేగదా మేము కర్తపురము నుండి యీ విజయపురమునకు వచ్చితిమి. వచ్చినందుకు మీకు శక్తియున్నంత వఱకు మమ్ము గనిపెట్టినారు. మీరు మా అమ్మాయి కిచ్చిన సొమ్ము మేమేమియు మూటలు గట్టి యటకుపై నెక్కించలేదు. పొట్టకేసరి పోయినది. తక్కిన వేశ్యలవలె మేమును ప్రవర్తించుచున్నచో మాకే యిబ్బందులుండవు ; కాని యట్లుగాక మా అమ్మాయి మిమ్ములనేనమ్మి యున్నది.

సూర్య:—ఇప్పుడు నేను నీకనూజ విషయమై చేసిన లోపమేమి యున్నది ?

తే. గీ. ఎప్పుడెయ్యది వలసిన ♦ నప్పుడద్ది
తెచ్చియిచ్చుచుండుట నీకుఁ ♦ దెలియదో కో
తెలిసియుండియు నీరీతి ♦ బలుకఁ దగునె
లోపమున్నదె చెప్పుమీ ♦ దాపనేల.

సీ. మొన్న మొన్న నెకదా ♦ ముత్యాలపేరుకై
యెంతయో ద్రవ్యంబు ♦ నిచ్చినాను
బంధుభోజనమంచు ♦ వచియించి నాగళం
బున హారమును నమ్మి ♦ పోసినాను

చీరలు సేవంచు ♦ జెప్పంగఁ బొలమమ్మి
విరిబోడికి ధనంబు ♦ గురిపినాను
తోడికాంతలఁ జూచి ♦ సోడాలు కావలె
నంచు వచించఁ జే ♦ యించినాను
తే. గీ. సాగరంబునఁ బుడుచేరి ♦ నాన టన్న
జేతవిత్తమ్ము లేకున్న ♦ జేరియొరుల
యొద్దనప్పునఁ గొనితెచ్చి ♦ యువిద ముదము
నందఁగోర్కెలన్నియు దీర్చి ♦ యలరినాను.

సాధ్యమగునంత వఱకెట్టి లోపము గలుగకుండనే చూచు చుంటిని.

సుంద:—మీరుమమ్ము సాకుటలేదని యెవరు చెప్పినారు. మాఅమ్మ యేదో తెలివి తక్కువ మాట పలుకు చుండును.

నర:—నేను మాత్రమే మంటిని. ఉన్నసంగతిఁ జెప్పితిని. (సూర్య నారాయణను జూచి) పంతులుగారూ! మీకుఁ గోపము వచ్చినదా! మామూలమున మీరీ శ్రమపడుట యెందుకు? మీవలన మాకు అపనిందకన్న మరేమియు లేదు. మీవారందఱు సొమ్మంతయు వేశ్యకుఁ బెట్టుచుంటివని పలుకుచుండిరి గాని నిజము ననుఁగొనలేక యున్నారు. మీవెంటనంటి తిరుగు దుష్టగ్రహముల వలన మీ సొమ్మంతయు వ్యయమగు చున్నదని వారెఱుంగలేక యున్నారు. ఈగోలంతయు మాకెందుకు? చూచినవాళ్ళు చూచిరి. మీరును నిబ్బందిలోనే యున్నారు. మాకుడబ్బులేనిదే యొకనిముసమీ యూరఁగడవదు. పెచ్చము లకోసుటయు, అద్దెవిషయమై యుంటివారును. పలికిన పలుకు

లను నుడువఁదరముగాదు. ఇంచుక గట్టిగామాట్లాడిన మీకా
గ్రహంబొదవును.

సూర్య:—నరహరీ! మంచిచెడ్డ లరసిన నీవేయిట్లు పలుకుచుండిన నే
మందును. ఇబ్బంది యనునది యెప్పుడును నుండునా? నేను
సర్వవిధములఁ బ్రయత్నము సేయుచున్నాను. తుదకు నాకు
మాగ్రామములోవున్న కొంతపొలము విక్రయింపఁ దలఁచినాను.
ఆవ్యాపారము నాలుగైదు దినములలోనే జరుగును. తరువాత
మనకు ధనమునకేమి కొఱఁత.

నర:—మీరు మాసము దినములనుండి యిట్లే చెప్పుచున్నారు. కాని
కార్యము మాత్రము జరుగుటలేదు. మీరు మా అమ్మాయి
మొగముజూచిన వేళావిశేష మెట్టిదో యదిమిమ్మొడ బాయకలే
కున్నది. చెప్పఁగూడదుగాని, యెంతమంది పెద్ద మనుష్యులు,
వారి పేరుల నేలబయులు పెట్టవలయు? అమ్మాయికై వార్తలఁ
బంపిరి. వారి వార్తలన్నియు, దృణప్రాయముగఁ బూనినది.
ఇందులకుఁ గారణము మీ యందున్న మోహమే కదా.

సూర్య:—నీ తనూజయందు నాకు మోహము లేకపోమెరా యేమి?

తే. గీ. పుష్పవతియయ్యె నీ భార్య ♦ పొలతిమిన్న
యనుచు నెన్నెన్నొ వార్తల ♦ నత్తవారు
పంపినను బోవకుంటి నీ ♦ పట్టు విడిచి
గరిత! మోహమేకద దీని ♦ కారణంబు

ఈ సంగతులన్నియు నీకు మాత్రము తెలియకున్నవా?

నర:—తెలియకేమి? యుక్తవయస్కురాలై యున్న మీ భార్య
యొద్దకు మీరరిగితిరేని, మాకును నీకష్టములుండవు. మీకును

మామూలమున శ్రమయుండదు. మీ యన్నాయి నెడఁబాయ
జాలకయుంటినని మీరు వచించినందువలన ఏమి ప్రయోజనము.

సీ. దొరలరీతిని మించి ♦ వరలు నీ "కాన్పింగు"
నాకుపుత్రికకు బం ♦ గార మగును
లబ్బెసాహెబుబోలు ♦ నిబ్బరంబగునీదు
గూడకట్టుసుతకు ♦ మేడయగును
నున్నగానీతల ♦ నన్నగా గొఱుగు నీ
కుజనమైత్రిసతికిఁ ♦ గోకలగును
ఇదిగో తెచ్చెద ధనం ♦ బిదిగో వచ్చెనను నీ
యుక్తి వాక్యములు మాకు ♦ భుక్తియగును

తే. గీ. మిమ్మెనమ్మిన మాకు ధ ♦ నమ్ము కొంత
వడకయుండ నీయక యున్నఁ ♦ గడచు టెట్లు
ధనములేకున్న వారకా ♦ మినుల పొందు
గలుగదంచును నీమది ♦ దెలియ దొక్కొ.

సుంద:—(తనలో) ఈమె యనవసరమైన మాటలాడుచున్నది. పంపి వేయఁదలఁచి నప్పుడు తగినరీతిని చల్లని మాటలతోఁ బంపక యిట్టివన్నియు నెందుకు? (ప్రకాశముగా) అమ్మా! అల్లుడు గారితో నెప్పుడును హాస్యమేనా? నీవు హాస్యమున కందువు. వారు నిజమని తలంచి కోపముఁబూనెదరు. (సూర్యనారాయణనుఁజూచి) పంతులుగారు! మాయమ్మ మాటలు మీరు పాటి సేయకుఁడు.

తే. గీ. వయసుమీరిన కొలది కో ♦ పంబు హెచ్చు
ననెడి సామెత వినలేదె ♦ యందు వల్ల

మందుపిచ్చి మాయమ్మకు ♦ నగుటచేత
దాని మాటలుపాటింప ♦ దగదుమీకు.

(తల్లినిఁ జూచి) ఇఁకజాలులే ఈమాటలనుట చేత నీవు గొప్ప దానవైతివి కాబోలు. అనవసర సంభాషణసేయ వలదని నీకెన్ని సారులోఁ జెప్పియున్నాను.

నర:—నాకెందుకీగోల ఇంటిఅద్దెయు, వెచ్చముల కోమటికిని నెట్లిచ్చు కొందువో. (నిష్క్రమించును.)

సూర్య:—సుందరీ! నీతల్లియింత నిర్భయముగా మాట్లాడునేమి గౌరవము తెలియదు.

సుంద:—(తనలో) ఓహో! ఈతని గౌరవము. బండ్లతోలు వారి వద్దను, తన్ననుసరించి త్రాగుడుకై తిరుగు సాహేబులవద్దనే కదా! (ప్రకాశముగా) ఆ సంగతి నికమఱచిపోండు ముసలి దాని మాటలు మనకు లక్ష్యమా! (ఇంచుక యూరకుండి) ఇంతకును మీచేతిలోనికి సొమ్మెప్పుడు వచ్చును. నాకు మిమ్మును ఘడియ ఘడియకును నడుగుటకుఁ జాలకష్టముగ నున్నది కాని యిరుగు పొరుగున నున్న బాకీల తొందరచే నడుగక తప్పదయ్యెను.

సూర్య:—నేనా విషయమును గూర్చియే ప్రయత్నము సేయుచున్నాను. నాలుగయిదు రోజులలో కార్యము సానుకూలమగును. అకారణముగ నా మహమ్మదీయ మిత్రునిచే రెండు వందల రూప్యములు నష్టము సంభవించుటచే మనకింత శ్రమ కలిగినది.

సుంద:—ఆసొమ్ము మనము కదువునకుఁదిని యుంటిమేని విచారమే యుండదు.

సూర్య:—జరిగినదానికై విచారమేల? అది మనసొమ్ము కాదనుకొంటిని

(లోపల)

అమ్మాయీ! పోలిసెట్టిగారు సొమ్ము అడగడానికి వచ్చినారు.

సూర్య:—ఓహో! ఈతఁడీ సమయముననే వచ్చెనా? అతఁడు కొంచెము ముక్కోపి నేనెదుటనుంటినేని కేకలు వేయును నేనీదొడ్డి త్రోవను పోయెదను. నెమ్మదిగా చెప్పి నీవీతనిని బంపివేయుము నేను సంధ్యవేళ వచ్చెదను. (నిష్క్రమించును.)

నర:—(ప్రవేశించి) ఏడీ! పంతులు వెళ్ళినాడా యేమి!

సుంద:—పోలిశెట్టి వచ్చినరాక విని నెమ్మదిగా నీవారిని నరిగెను.

నర:—పోలిశెట్టిని లోపలికి పంపెదను. చల్లగా నీతనిని వశముఁజేసికొనుము. ఈతని వలన మనకు లాభము కలుగును. ఇంక పుయ్యూరు పంతులు పని యొడిసినది. (నిష్క్రమించును.)

[పోలిసెట్టి—ప్రవేశము.]

పోలి:—(సుందరిసిఁ జూచి) అయ్యో రామా! ఎన్నిపిల్చినా పలకరు. ఇంటికొస్తే మీాయమ్మెమో, నీదగ్గిఱకు వెళ్లమంటుంది. నీదగ్గిర కొస్తే పంతులుగారు లేరంటావు. నాకేమిటీయవస్థ. ఇచ్చి తిరగ వలసి వచ్చింది.

సుంద:—మీాబోటివారు మాగృహమున కెట్లు వచ్చెదరు? ఈమూల మనసైన వచ్చుచుంటిరి.

పోలి:—మీాపంతులుగారు సొమ్ము తెచ్చినారటగా. ఇయ్యరాదూ!

సుంద:—సొమ్మున్నచో మిమ్ములను రేపనియు, మాపనియు త్రిప్పెదమా? ఇదేమి? నిలఁబడియే మాట్లాడుచున్నారు. ఈకుర్చీ మీాద కూర్చుండుఁడు.

పోలి:—(కూర్చుండి) ఎప్పుడువచ్చినా డబ్బులేదన్న మాటేకదా. నిక్షేపంవంటి పంతుల్ని, చిన్నవాణ్ణి యింట్లో వుంచుకొన్నావు ఇహ తక్కువేమిటి?

సుంద:—లోకమంతయు నట్లే యనుకొందురు. కాని మాపంతులుగారి సంగతి యెవరికిఁ దెలియదు. "నోరు అప్పాలపండు. చేయి బలుసుకూర"

పోలి:—(తనలో) మంచి నక్కనిసుక్క. ఏమిటో దీన్ని సూడగానే కాస్త్రభైవ తట్టుతూంది. (ఆలోచించును.)

సుంద:—(తనలో) ఈవైశ్యుఁ డేమిటో యాలోచించు చున్నాడు. చిత్తవికార మంకురించినట్లున్నది. ఈతనిని క్రేగంటిచూపుల పాలుఁ జేసెదఁగాక. (చూచుచున్నది)

పోలి:—(తనలో) ఆహా! ఏమి! ఈసూపులు. ఒక్కొక్కసూపుకి కుంచెడు సెనగ లియ్యవచ్చును.

సుంద:—సెట్టిగారూ. మీరు సాధారణముగా మాబోటివారి గృహములకు సొమ్ము బాకీయుండినఁగాని రారుకదా!

పోలి:—ఏమిపనుంటుంది. (తనలో) అబ్బో దీనిమాటలు అమృతం పోలుతాయి. (ప్రకాశముగా) మీ పంతులుగారు లేరా యేమిటి!

సుంద:—లేరులెండి.

పోలి:—ఇప్పుడొస్తారా?

సుంద:—సాయంత్రముగానీ రారు.

పోలి:—(తనలో) మనస్సులో మనసు లేదు. కాస్తకదిపితే యేమి కొంపంటుకుంటుందో. అయినా నెమ్మదిగా కదుపుదాం.

(ప్రకాశముగా) సగటు షుమారున మీసంపాదన నెలకేమాత్రం వుంటుంది.

సుంద:—సెట్టిగారూ! మీరు సామాన్యులు కారే.

పోలి:—ఏవి! మీదీ ఒక వ్యాపారం కదా! అందుకోసమడిగినాను. అడగడం తప్పా యేవిటి?

సుంద:—చాలుఁ జాలు. లెండి. నన్ను తక్కిన వేశ్యలతోఁ బాటుగనే చూచినారా యేమి?

పోలి:—అబ్బే! అందరిలో ఈవూళ్ళోవున్న భోగవాళ్ళని నీమీద నుంచి దిగతుడచాలి.

సుంద:—నేను అంత అందకత్తెనా?

పోలి:—సందేహ వేవి?

సుంద:—పోనీలెండు. నేను కొంతవఱకు కృతార్థురాలనే. మీకు మామీద దయలేకపోయినను, సౌందర్యమం దసమానవనిమైన మీవినుతికిఁ బాత్రత వహించితిని.

పోలి:—దయ లేకపోవడ వేవిటి? ఏమీ లేకపోతే యింత అరువు మీకు పెట్టుతానా!

సుంద:—మమ్ముఁజూచి యిచ్చితిరా యేమి? సూర్యనారాయణగారినిఁ జూచి,............

పోలి:—ఆ...ఆబాతఖానీల భగవంతాన్ని నమ్మేదెవరు. ఇదంతా నిన్నుచూచే యిచ్చాననుకో.

సుంద:—మీరేమి యిచ్చినను పోకచెక్కలుమాత్రము......

పోలి:—ముత్తానికన్నావు. మొన్నొచ్చిన సరుకు మంచిదికాదు. కొంచెంనాసి. ఈవాళ్ళ మంచిసరు కొచ్చింది. ఏవన్నా యెత్తేదు

వంపమన్నావాయేమిటి ' మీాయింట్లో యెప్పుడూ తాంబోళం ఖర్చెక్కువేగా !

సుంద:—ఇదివఱకు బాకీయే తీర్చలేదూ. మళ్ళీపద్దా !

పోలి:—పరవాలేదు. బాకీవిషయంలో నీవేమిా జడియవొద్దు.

సుంద:—(తనలో) ఈతనిని నెమ్మదిగా మోహసాగరమున ముంచి నాయింటికి వచ్చునట్లు జేసికొంటినేని ధన్యనగుదును. (ప్రకాశముగా) మీాఋణము మాకేల ! సెట్టిగారు యెప్పుడును మేళమునకైన బిలిచియెఱుగరు.

పోలి:—తొందరపడకు. మాబుల్లోడికి అన్నంముట్టించే పండగ వస్తు వుంది. అప్పుడు మేళంవెట్టిస్తా. (ఇటునటుజూచి) వ్యాపారం మఱచి నీతో మాట్లాడుతూ కూచుంటే యెల్లాగు. నెళ్ళాలి.

సుంద:—పెద్దమనుష్యులు తాంబూలమైన స్వీకరింపుడు.

(తాంబూలమిచ్చును.)

పోలి:—(తనలో) సెయ్యి తగిలేటప్పటికి వొళ్ళు జల్లుమంది. (తాంబూలము చూచుకొని) అబ్బో ! సున్నంచాలా పెట్టీవు. ఇదంతా యేసుకొంటే నోరుపొక్కి సావనూ !

సుంద:—నేను రాసియిచ్చెద. (అట్లుచేసి) ఇదిగో పుచ్చుకొనుండు.

పోలి:—వాకోసం సుట్టలుసుట్టేవే. (పుచ్చుకొని) తాంబోళం యిచ్చావు మహారాజువు. (ఇంచుక యూరకుండి) మీాపంతులు వూళ్ళోనే వుంటాడా ! ఏవూరైనా వెళ్ళుతాడా !

సుంద:—ఏమిపని ?

పోలి:—మరేవీలేదు. నీతో కొన్నిసంగతులు సావకాశంగా మాట్లాడాలి.

సుంద:——మీ కభ్యంతరమే ముండును. మీ యిచ్చవచ్చిన యప్పుడు రావచ్చును.

పోలి:——ఇహ పర వాలేదు. మాటిచ్చావు. నేను వెళ్ళివస్తాను.

(నిష్క్రమించును.)

సుంద:——(తనలో) పంతులు నేడో రేపో యూరికేగును. ఈసెట్టిని బిలిపించెద గాక. (నిష్క్రమించును.)

రంగము:-[శివశంకరుని గృహము:- ప్రవేశము రామారావు.]

రామా:——[తనలో] అనేకదినములనుండి సుందరి నన్నొకసారి రమ్మని వార్త పంపుచుండఁగా నిన్న సాయంసమయమునఁ బోయితిని. ఎందులకా యనుకొంటిని. ఎట్లైనను దన యింటికి శివశంకరుని దోడ్కొని రమ్మని చెప్పినది. ఈకార్యము నాకు సులభమే గాని, యీపని నేను చేయవచ్చునా లేదా యను సంశయము నాచిత్తమున బాధించుచున్నది. (ఆలోచించి) దీనికై సంశయింపనేల? దీని వలన నాకుఁగూడ గొంత లాభము కలుగును.

సీ. ఉద్యోగ మాశించి ♦ యువిదలఁ దమపైన
నధికార్లకును దార్చి ♦ యలరువారు
ధనమున కాశించి ♦ ధనకామినీమణు
లనుహితులకుఁ దార్చి ♦ తనరువారు
హితులఋణముల ♦ నిప్పించి యిటునటు
తోఁచినసొమ్ము ♦ ద్రోచువారు
శిష్టులనరంచింప ♦ సృష్టించిపత్రముల్
వరుల[illegible]ంషలఁదీసి ♦ వరలువారు

తే. గీ. దొంగ సాక్ష్యంబులిచ్చుచు ♦ తొలగువారు
వీరివారికిఁబోరు గ ♦ ల్పించువారు
గలరు పెక్కండ్రుపురుషులు ♦ కొ్న్నికలమున
నంతులో నొక్కడను శంకఁబొంద నేల.

శివశంకరుని హృదయము నెట్లయినను సుందరిపైఁ జిక్కునట్లు జేసితి నేని సుందరితో స్నేహము మాటకేమి, శివశంకరునివద్ద యేదో నెపమున ధనము గైకొనుచు నుండవచ్చును. (ఎదుటఁజూచి) అదిగో శివశంకరుఁడు వచ్చుచున్నాఁడు.

(శివశంకరుఁడు—ప్రవేశించును.)

శివ:—(రామారావును జూచి) మిత్రమా నీవు వచ్చియెంత సేపయినది.

రామా:—ఇప్పుడే వచ్చితిని.

శివ:—రమ్ము ఇటఁగూర్చుండుము, విశేషములేమి ?

రామా:—విశేషములేమున్నవి ? (ఇంచుకయూరకుండి) సూర్యనారాయణ విక్రయించఁదలంచిన పొలమునుగూర్చి నీవేమైన యాలోచించితివా ?

శివ:—ఆలోచన కేమియున్నది. అనవసరమైన కార్యములందు బ్రవేశించుటకు నాచిత్తము సమ్మతింపక యున్నది. అది మనము కొంటిమేని ముందేమి కలఁతలు సంభవించునో లేనిపోనిది తెచ్చి నెత్తిపై బెట్టుకొననేల ?

రామా:— అతఁడా విషయమై యనేక ప్రయత్నములు సేయుచున్నాఁడు కాని యెవరోకొనుటకు సంసిద్ధులైయున్నట్లు తెలిసినది.

శివ:— అతఁడిప్పుడా భూమిని విక్రయించుట కంత తొందరపడనేల ?

రామా:—తొందరగా కేమి? కర్తపురమునుండి యాతఁడు తెచ్చి యుంచిన సుందరి యున్నదిక దా తక్కిన విషయము లెట్లుండి నను దాని పోషణము మఱచియుండరాదు కదా!

శివ:—వేశ్యావిషయమున నేమాత్రము లోటు రాగూడదు కదా! ఈతఁడిట్టి వ్యాపారములు సేయుచు నెన్నాళ్ళు సుందరిని పోషించును.

తే. గీ. ధనవతులకు ధనంబే ప్ర ♦ ధానమరయ
నట్టిచో నదిలేకున్న ♦ నవ్వెలంది
వానిపై గడు ననురాగ ♦ భావమూని
దనరుచుండునె నొరులను ♦ దలఁపకుండ.

రామా:—నీవు చెప్పినమాట నిశ్చయమే; కాని సుందరి విషయమట్టి దిగాదు. తక్కిన వేశ్యలకును దీనికిని భేదమున్నది. కర్తపుర మున నదియున్నప్పుడేమి జరిగెనో మనకుఁ దెలియదుగాని యిక్కడకు వచ్చినప్పటినుండియు సూర్యనారాయణును దప్ప నన్యులను గన్నెత్తిచూచి యెఱుఁగదని దృఢముగాఁ జెప్పఁ గలను. దానింగూర్చి ప్రయత్నించిన నా స్నేహితులలోఁ గొందఱుగూడఁ జెప్పియున్నారు. గాని, యికముందు దాని చిత్తవృత్తియెట్లు మారునో చెప్పఁజాలను.

శివ:—ఎందుచేత,

రామా:—ఏమున్నది! సూర్యనారాయణుని చేత ధనమునున్నయగు టయే యిందులకుఁ గారణము. సుందరి తల్లి సూర్యనారాయ ణునకు కొలఁది దినములలోనే నవ్వస్తివాక్యము జెప్పునని తోచును.

శివ:— సౌందర్యవతియగు నా సుందరికి సూర్యనారాయణ లేకున్నచో గొంతిత కలుగునా ?

రామా:—కాని, తన్నుఁ జేపట్టిన వారియెడల నా కాంత విశ్వాస ముంచి మెలంగును.

శివ:—సౌందర్యమున నాసుందరి కీపురమున నెవ్వరును సీడుగారని విని యుంటిని.

రామా:—(తనలో ఈతనికా సుందరియందు మోహము జనింపఁ జేసె దనుగాక ! (ప్రకాశముగా) అందుకు సందేహమే మున్నది ? ఏమహారాజు గర్భమునన్ జనింపఁజేయుట మఱచి, విధాత దానిని వేశ్యగాఁ జేసినాఁడు.

శివ:—ఏమీ ! ఆకాంత యంత సౌందర్యవతియా !

మ. తలిరుంబోఁడులఁ జూచితెందరినొ యీ ♦ ధాత్రీస్థలిం, గానియీ యలివేణిమణికిన్ సమానయగు, న ♦ బ్జాతాక్షి లేదెందు; ని ర్మలసౌందర్య వయోవిలాసవిభవ ♦ ప్రాగల్భ్య సంపన్న గా బలుకం జెల్లును దానినేయనుచు నే ♦ వాక్రుత్తుము మ్మాటికిన్.

తే. గీ. వసజభవుఁడు జగమునందు ♦ వనితలందు మేటిగానేయ, సృష్టించె ♦ మెలతనట్లు గాకయుండిన నాభువ ♦ నైకమోహ నాద్భుతాకారముండునే ♦ యనుగుసఖుడ.

శివ:—(తనలో) వారసతులం దట్టి సౌందర్యవతి లేదని వినియుంటిని ఆవధూటిం దిలకింప నాకుఁ గోర్కెయొదవె. కాని, యొకరి స్వాధీనమునమున్న యీ యింతి గృహమున కేరీతిఁ బోవుదును. (ఆలోచించును.)

రామా:—మిత్రమా! ఆలోచించుచుంటివేమి?

శివ:—సఖుఁడా! ఏముస్నది:

తే. గీ. భువనమోహినియైన యా ♦ ప్రౌఢబోఁడి
నొక్కసారిచూడఁగ గోర్కె ♦ యొదవె; నొకని
వశమున నలరుచుండిన ♦ వనితకడకు
జనుట యెట్లని మదిలోన ♦ శంకవొడమె.

శివ:—నిజమే. కాని యీ విషయము నీ వతిరహస్యముగ నుంచ వలయును.

రామా:—న న్నన్యునిగాఁ దలంచెద వేల? నిన్ను రేపు సంధ్యాసమయమున సుందరి గృహమునకుఁ గొనిపోయెదను. నీవు సంశయింప వలదు. నే పోయివచ్చెదను.

(నిష్క్రమించును.)

శివ:—(తనలో) రామారాయుని మూలమున సుందరీ సౌందర్యవారాసి నోలలాడెదఁగాక! (నిష్క్రమించును.)

రంగము:-[సుందరిగృహము:—సుందరి ప్రవేశము.]

సుంద:—(తనలో) మాతల్లి నిష్ఠురవాక్యములకు భయమంది సూర్యనారాయణ వచ్చుట మానినాఁడు. పోనిమ్ము. ఇదియు నొకమేలె. (ఇంచుక యూరకుండి) రామారాయునితో శివశంకరునిగూర్చి చెప్పియున్నాను. ఆతఁడీ విషయమునుగూర్చి ప్రయత్నము సేయునో సేయఁడో!

తే. గీ. సఖునివాక్యంబువిని శివ ♦ శంకరుండు
నాకడకువచ్చెనేని, వ ♦ నంబునందు
వలనుబన్ని మృగంబుల ♦ బట్టు వేట
కానిపగిది బంధించెదఁ ♦ గాక వాని.

శివశంకరుఁడు ధనవంతుఁడును, భోగపరాయణుఁడును నగుటంజేసి నాకెంతయుఁ దగినవాఁడు. ఇంతకును నాతఁడు నా గృహంబునకు రావలయును గదా !

[నరహరి— ప్రవేశించును.]

నర:—(సుందరినిఁ జూచి) అమ్మాయీ ? శివశంకరశాస్త్రిగారు రామారావుగారితో వచ్చుచున్నారు.

సుంద:—(తనలో) భాగ్యము పండినది.

(శివశంకరుఁడు—రామారావు ప్రవేశము.)

శివ:—రామారాయా ! మనరాక సూర్యనారాయణకుఁ దెలిసినేని యాతఁడేమి తలఁచునో కదా !

రామ:—మనరాక యాతనికేగాక హరిహరులకైనను దెలియదు.

నర:—(శివశంకరునిఁ జూచి) ఇటు దయచేయుఁడు. (సుందరినిఁజూచి) ఎన్నఁడును రాని మహానుభావులు మన గృహమున కరుదెంచినారు. ఎట్లు గౌరవింతునో.

శివ:—(సుందరినిజూచి తనలో)

ఉ. ఎందఱులేరువారవన • జేక్షణ లిప్పురమందుఁగాని యీ
యందముచందమున్ గలిగి • నట్టి సతీమణిజూడనైతి; దీ
నిందగసృష్టిఁజేసి తన • నేర్పునుజూపె భళావిరించి; యీ
యిందునిభాస్యఁజూచుటను • నేను కృతార్థుడనైతి నెంతయున్.

ఈ భువనైకసుందరిని జూచినప్పుడే నాజన్మధన్యతవహించును.

సుంద:—(శివశంకరునిఁ జూచి) వందనములు. ఈ యాసన మధిష్ఠింపుఁడు. (రామారావునుజూచి) రామారావుగారూ ! ఇటు దయచేయుఁడు.

(ఇరువురును వేరువేరు పీఠములపై నాసీనులగుదురు.)

సుంద:—(శివశంకరునిఁజూచి)

తే. గీ. పావనంబైన గంగాప్ర ♦ వాహమొలమి
చోటినేలపై బాఱిన ♦ సరణిఁ; బరమ
పావనచరితులౌ మును ♦ వరలుమీరు
నాగృహంబున కేతెంచి ♦ నారునేఁడు.

ఆర్యా! మీ రాకంజేసి నే నెంతయుఁ గృతార్థురాల నైతిని.

నర:—అమ్మాయీ! నిజము జెప్పితివి.

శివ:—సుందరీ! నీకు నాయందున్న గౌరవభావంబున నట్లు బలికెదవు గాని, నాయందున్న విశేషమేమి?

తే. గీ. అతివ భూలోకరంభవై ♦ యలరునీదు
ప్రాపుజేరిన సూర్యనా ♦ రాయణుండు
కడుఁగృతార్థుఁడనవలదె ♦ కమలనయన
శాకయుండిన నీపొందు ♦ కలుగుటెట్లు.

సుంద:—సరిసరి. ఎంతమాట సెలవిచ్చితిరి.

శివ:—సూర్యనారాయణ గ్రామమునందే యున్నవాఁడా!

నర:—రసగ్రహణ పారీణులగు తమకుఁ దెలియని విషయము లేమి యుండును.

తే. గీ. విత్తమేమియుఁగోరక ♦ విటునియెడల
ప్రేమఁజూపిన మంచిదౌ ♦ వెలవెలంది
విత్తమడిగిన యంతనే ♦ విటునకాగ్ర
హంబొదవి యిల్వెడలుగాదె ♦ యలఘుచరిత.

శివ:—(తనలో) ఈమె వాక్యములఁ జూడఁగా ద్రవ్యలోపముచే సూర్యనారాయణుఁడు వచ్చుచుండుట లేదని తోఁచుచున్నది. (ప్రకాశముగా) రసజ్ఞత లేనివారట్లు సేయుదురు. (రామారావునుజూచి రహస్యముగా) మిత్రమా! మనమిచ్చోట కరుదెంచినందుకు, సుందరి విషయమై యేమైనఖర్చు పెట్టకపోయిన చో గౌరవముగ నుండదు. నీదగ్గరనున్న లెక్క యిచ్చి "విస్కీ" బుడ్డి యొకటి తీసికొనిరమ్ము. తగిన ఫలహారంబులఁ గూడఁ గొనితెమ్ము. ఈకార్యమున నిన్ను నియోగించితినని మఱియొకవిధమున భావింపవలదు.

రామా:—ఎంతమాటఁ బలికితివి; (నిష్క్రమించును.)

సర:—అమ్మాయిగారు! దాసి పిల్చుచున్నదికాబోలు.

(నిష్క్రమించును.)

సుంద:—(తనలో) ఈతని నెట్లయినను నావశము జేసికొంటినేని నాకేకొఱంతయు లేక యుండును. (ప్రకాశముగా) మీరు విచ్చేయుటంజేసి నాగృహము పావనమైనది.

సుంద:—కాదు. కాదు. నిన్ను నేడు జూచుటకు నాకన్నులు పూర్వజన్మమున నెంతో సుకృతముజేసికొని యున్నవి.

సుంద:—నేను మీ వినుతికిఁ బాత్రురాలను గాను. ఏమైనను నేడు దారితప్పి మాయింటికి వచ్చినారు.

శివ:—

ఉ. ఎన్నిదినాలనుండియో, స ♦ తీ నినుజూడఁగగోర్కె చిత్తమం
దున్నది, యేమిసేయుదును ♦ నొక్కని యుంపుడుకత్తెవౌచు నీ
వున్న తెఱంగెఱింగి మది ♦ యొప్పకయుండెను, వచ్చిపోవఁగా
గన్నులకర్వుదీఱ నినుఁ ♦ గంటిదకేతుణ నేడు చూచితిన్.

సుంద:—ఎన్నిరోజులనుండియో నాయుంతట నేను మీకు వార్తఁ బంపుటకై ప్రయత్నించుచుంటిని. మొన్నటిదినము సాయంసమయమున నేనే మీగృహంబునకు రాదలంచితిని. కాని, యంతనుమున్నావంతయుఁ బరిచయము లేనప్పుడు వచ్చితినేని మీ చిత్తమున కేమి యాగ్రహ మొదవునో యని యూరకుంటిని.

శివ:— (తనలో) ఇట్లు పలుకు వేశ్యను నేనెందును జూడలేదు. ఈమె నన్నుఁగూర్చి విని. చిత్తముననన్ను ప్రేమించెఁగాఁబోలు ఇట్టి సౌందర్యవతిని విడువరాదు. కాని యీమెను సూర్యనారాయణ సంపూర్ణముగవిడిచెనో లేదో యారయవలయును. (ప్రకాశముగా) రమణీ!

తే. గీ. సూర్యనారాయణుఁడు నిన్ను ♦ సొంపుమీఱ
నన్నివిధములఁ జూచుచుఁ ♦ నలరుచుండ
వైదికుఁడ రసజ్ఞతలేని ♦ వాఁడ నన్నుఁ
నింతగాదలచెద నేల ♦ యిగురుబోఁడి.

సుంద:—ఎవరి ఘనతవారు చెప్పుకొందురా? మీరు రసజ్ఞతలేని వారని చెప్పిన నెవ్వరు నమ్మెదరు. ఈ మాటలకేమి లెండు.

సీ. మేడూరు వేశ్యకు ♦ మేడకై ద్రవ్య స
హాయంబు సేయుట ♦ యరయలేదె
శ్రీకాకుళపుసర ♦ సీరుహాక్షికి గజ్జె
లొడ్డాణము నొసంగి ♦ యుండలేదె
యేలూరు సానికా ♦ హేలావతిని
గొన్నినాళ్ళుంచు కొనుట ని ♦ నంగలేదె
నూజవీడ్పురిలోన ♦ రాజవదనకు గ
న్నాటకంబు సేయుట ♦ యెఱుఁగలేదె

తే. గీ. యింతయేల ? మొన్న నేకదా ♦ యిటకు వేడ్క
వచ్చిన శనివారపుపేట ♦ భద్రగిరిని
సత్రమందునఁ బదిదివ ♦ సంబులుంచి
వలసిన ధనంబు నిచ్చుట ♦ దెలియలేదె.

శివ:—(తనలో) ఈ సంగతులన్నియు దీని కెట్లు దెలిసెనో కదా. (ప్రకాశముగా)

తే. గీ. ఎందరుండిన నేమి ప ♦ ర్వేందువదన
మహిత సౌందర్య మందు న ♦ మానులెవరు
నీకు; రూపమందున నీకు ♦ నీవెసాటి
సత్యమేవచియించితి ♦ జలరుహాక్షి.

సుంద:—నేను మీపజ్జం జేరి సుఖించుటకు నిరంతరమును వేయిదేవు ళ్ళకు మ్రొక్కుచుంటిని లోకమున స్త్రీలు అందులో వేశ్యలు తమవలపును బయలు పఱచరు. నేను కల్ల కపటంబు లెఱుంగని దాననగుటం జేసినా హృదయమును మీకు వెల్లడించితిని మీపదసేవఁ జేసికొని కృతార్థురాలగుట కీసేవకురాలి కాజ్ఞ యొసంగుఁడు.

సీ. కడుపునింపుకొనంగఁ ♦ గల్లమాటలు పల్కి
యమిత దుర్వ్యశమును ♦ నందకుండ
విత్తమార్జింపఁగా ♦ విటులకు మానంబు
సిగ్గులేకక్రయము ♦ సేయకుండ
కులవృత్తి యిదియంచు ♦ కుంటెకురూపుల
జేరనిచ్చుచురోత ♦ జెందకుండ

నగలునాణెములకై ♦ తగనివారిని గూడి
సంకటంబులఁ గాంచి ♦ చావకుండ

తే. గీ. యితర వేశ్యలవెల్ల గ ♦ న్నెఱ్ఱగాగ
బంజరంబున శారిక ♦ భంగినన్ను
బంధితగఁజేసి మీ కృపా ♦ పంజరమున
నిలుపుకొనుఁడింక వేడెద ♦ లలితచరిత.

దిక్కుమాలిన యీ వేశ్యకులమునఁ బుట్టినందుల కెంతయుఁ బరితాపము నొందుచుంటిని. కడుపుకూటికై తుచ్ఛవృత్తినిబూని చరించుటకు నా చిత్తమొప్పక యున్నది. రసజ్ఞులగు మీయొద్దఁ జేరి జీవయాత్రగడుపఁ దలంచితిని.

శివ:—(తనలో) ఆహా ! అమృతోపమానంబులగు నీమె పలుకులు వేశ్యలయందిట్టి దానినెందును జూచియుండలేదు. ఇది నాయదృష్టవశమునఁ దగినకాంత (ప్రకాశముగా)

మ. తరుణీరత్నమ నీగుణంబులకు మో ♦ దంబెంతయుం గల్గెనీ
చరితంబెంతయు శ్లాఘ్యమై తనరె నీ ♦ చందంబునన్ మెల్గనే
శరదిందుప్రతిమానబింబముఖి వే ♦ శ్యానంగు మందెంచను
స్థిరప్రేమంబుదయింపఁజేసెఁ గదరా ♦ జీవాత్మ నీవాక్యముల్.

తే. గీ. సుదతి సత్యంబుపలుము నీ ♦ సోయగంబు
హిమకుఁడు బల్కిన యంతనే ♦ మతిచలించె
గఱువుదీరంగ నీరూపుఁ ♦ గాంచినంత
పంచబాణుఁడు శరముల ♦ పఱప నోడఁగ.

నేను నీ సౌందర్య పాశమున సంపూర్తిగ జిక్కితి ?

మ. సరివార్నపిప్పిన నవ్వనీ హితులు దో ♦ షంబంచు నగ్గింపని
స్థిరభాగ్యంబు నశింపనీసతియు నా ♦ జిత్తంబులోగుంద నీ
గురువుల్ దూషణ సేయనీ సుజనులల్ ♦ గోపింపనీనిన్నునన్
దరుణీరత్నమ యేలువాడనిక మో ♦ దంబార సత్యంబుగన్.

ఇంక నేను నీవాడను నీవు నాదానవు.

సుంద:—(తనలో) విశేషప్రయత్న మవసరములేకుండనే యీతఁడు జిక్కినాడు (ప్రకాశముగా) ఆర్యా! ఇప్పటికి నేను గృతార్థురాలనైతిని.

(రామారావు ప్రవేశము.)

శివ:—(రామారావును జూచి) మిత్రవరా! వచ్చితివా! నేచెప్పినది తెచ్చితివా!

రామా:—అంకుకోట కరిగినప్పుడేల గొనిరాకయుందును.

(బ్రాంది బుడ్డి దీయును)

సుంద:—(శివశంకరుని జూచి) ఆర్యా! అదియేమి?

శివ:—ఇదియేమో నీకుఁ దెలియదా. ఇది ఆనంగసుధ

సుంద:—అంత కఠినపదమున కర్థము తెలిసికొనఁజాలినంత విద్యనా యొద్ద నున్నదా?

శివ:—

మ. వనితాయియ్యది "విస్కి" నాబరుసుధా ♦ పాత్రంబు మర్త్యాళితా
విననానందమహోదధిఁ జెలఁగుచున్ ♦ విజ్ఞానముంగాంచి, ము
క్తిని సాధించెడు మార్గముంగనును సం ♦ దేహంబులేదింతయుఁ
వినగాయుండనె దీని దివ్యమహిమన్ ♦ బింబాధరీ సుందరీ.

సుంద:—సరిసరి! ఇది యూ! మహనీయ గుణశ్లాఘ్యులయిన మీకుఁగూడ దీనియందభిరుచియేనా?

శివ:—వేదాంత తత్వవిదులు కావలయునన్న వారు దీనిని గోలితీర పలయును. (ఇంచుకయూరకుండి) దీని మహిమ చెప్పవలసినది కాదు. ఇంచుక చవిఁజూడుము. మీయింట నేదైన కాచపాత్రయున్నఁ దెమ్ము.

రామా:—అవసరములేదు. ఇక్కడయుండునో లేదో యని దానిని గూడ తెచ్చితిని. (గ్లాసు నిచ్చును)

శివ:—(పుచ్చుకొని) సఖుడా? నీవిజ్ఞానమెంతయు శ్లాఘ్యము. (గ్లాసులో సురను బోసి) రామారాయా! ముందునీవు స్వీకరింపుము.

రామా:—ముందు నేనే స్వీకరింపవలయునా! కానిమ్ము. నీమాట గాదననేల? (పుచ్చుకొని త్రాగును)

శివ:—(మరల గ్లాసులో సురను బోసి) సుందరీ! నీవించుక దీనిం గ్రహించినఁగాని నాచిత్తమున కానంద మొదవదు.

సుంద:—శాస్త్రిగారూ! ఈసురాపానమునకు నేనెప్పుడును నలవాటు పడియుండలేను.

శివ:—సుందరీ! నాయాజ్ఞఁ బరిపాలించుటకైన, నీవు దీనిని జవిఁ జూచి తీరవలయును.

సుంద:—కానిండు మీ చిత్తమువచ్చినట్లే చేసెదను. (కొంచెం త్రాగుచున్నది)

రామా:—(తనలో) ఈముండ యిదివఱకెన్ని సారులు త్రాగినదో

శివ:—ఇక నావంతున్నది. (గ్లాసులోపోసికొని త్రాగి) మిత్రమా! ఇది క్రొత్తసరకు.

రామా:—నేనువెళ్లినప్పుడు సరియైన రకమిాయకపోయినచో వాని గుండెలు చీల్చివేయనా ?

శివ:—(తలద్రిప్పుచు) అవును గుండెలు చీల్చివేయుటయే కాదు. కంఠము పిసికివేయుము. మనపేరు చెప్పినచో దుపాకిప్రేలదు.

సుంద:—(తనలో) ఓహో! ఈమద్యముయొక్క ప్రభావమేమి ఈతఁడు చిలుక పలుకులకుఁ బ్రారంభించి నాడు.

శివ:—(మద్యపానవశమున) సుందరీ ! నీవీయద్దె కొంపలయుండుట బాగులేదు. ఆసూర్యనారాయణ యిన్నిదినములు నీ గృహము నందుండ ననుమాటయేగాని శాశ్వతముగ నుండునట్లు నీకేమి! చేసినాడు ? ఏమి ! రామారాయా ! నిజమా ! అబద్ధమా ! సుందరియే నాయధీనమున నున్న......చెప్పనా ? ఇది భోజనము సేయుట కొరకగది వంటకు వేరుగది, చుట్టములువచ్చిన మర్యాదచేయుట కింకొకగది, దీనితల్లికొకగది స్నేహితులెవరైన నా కొలువిచ్చుటకు వచ్చిన వారితో నేను మాట్లాడుట కొకగది. ఈతీరున నుండునట్లు దివ్యభవనము గట్టించకుందునా ? సుందరీ ! ఈ రోజునుండి నీవు నాదానవు. ఇక నెవ్వరు నీగడప ద్రొక్కరాదు. తెలిసినవా నీకేమికొఱతరాదు.

రామా:—(నెమ్మదిగా) మిత్రమా ! ఈ కేకలేమి ! ఇంతపైత్య శరీరమేమి ?

శివ:—వెఱ్ఱివాడా ! నాకుమతిలేక యిట్లుమాట్లాడు చుంటినని తలంచితివా యేమి ! ఈమాత్రమునకే.

రామా:—(తనలో) ఈతనిని నెమ్మదిగా గృహమునకుఁ జేర్చవలయును. (ప్రకాశముగా) శివశంకరా ! ఇంటివద్ద నీకై వేచియుందురు. త్వరగానేగుదము రమ్ము.

శివ:— ఇంటివద్ద......ఎవరు ఓహో! సుందరీ! నీవుగూడ నా వెంట వచ్చెదవా యేమి!

రామా:— మిత్రమా! మనము తిరిగి రేపు రావచ్చును.


శివ:— రావచ్చునేమి! సుందరిపై నేను సర్వస్వాతంత్ర్యముం బొందితిని.

రామ:— మంచిదే రమ్ము.

(శివశంకరునితో నిష్క్రమించును.)


సుంద:— (తనలో) నెమ్మదిగా వెచ్చములిచ్చు పోలిసెట్టిని వశము జేసికొంటిని. శివశంకరుండుగూడ నామోహసాగరమున మునింగినాఁడు ఇక నేగొఱంతయు లేదు. (నిష్క్రమించును.)

ఇది ద్వితీయాంకము.





సువర్ణపాత్ర.



తృతీయాంకము

రంగము :— [శివశంకరునిగృహము — ప్రవేశము — శివశంకరుఁడు]

శివ:— (తనలో) అక్కటా! ఇదియేమివింత! ఎంతయోముచ్చటపడి, చేయించుకొనిన సువర్ణపాత్ర గృహంబునఁ గానరాకయున్నది. దీనికిఁ గారణము నాకిసుమంతయుఁ గానరాకయున్నది.

తే. గీ. పనితనమునంతయును జూప ♦ వలయునంచు
స్వర్ణకారునితోఁ జెప్పి ♦ పరమముదము
మీరఁ జేయించుకొనినట్టు ♦ మేటిహేమ
పాత్రకానరాదేమని ♦ వగచువాఁడ.

నాకతిముదంబునుగూర్చుచుండు నాపాత్ర నెవరుదొంగిలించిరో కదా. నేను గృహంబువిడచిపోవునప్పుడు దానిని జాగ్రత్తబెట్టుకొనియే పోవుచుంటిని. ఈవిషయమై యెవ్వరినడుగుదును. నాభార్య దానినెచ్చటనుంచితినో చూడలేదని చెప్పెను. (ఇంచుకయూరకుండి) నాకొఱకు వచ్చుచుండు స్నేహితులలో నెవ్వరో తస్కరించియుందురు. కాని నిశ్చ

యముగ నీవే దొంగిలించితివని యెవ్వరిని ధైర్యముతో నడుగగలను. అడిగితినేని వారికి విరోధినగుట నిశ్చయము. కావున నీసంగతినిం గూర్చి విచారింపక యూరకొనుటయే యుత్తమము. (ఎదుటఁజూచి) అదిగో గడియారం బెనిమిది గంటలు గొట్టినది. సుందరి నాకొరకై వేచియుండును. సత్వరముగఁ బోవలయును. (ఇంచుక నడచును)

[ముకుందశాస్త్రి—ప్రవేశము]

ముకుం:—(శివశంకరునిజూచి) మిత్రమా! శివశంకరా! ఎక్కడికో బయలు దేరితివే?

శివ:—ఓహో! ముకుందశాస్త్రియా! బయలుదేర నెంచుచుండఁగా నీవొక్కడ వెదురుగావచ్చుటయేగాక యెక్కడ కరుగుచుంటి వని యమంగళవాక్యముగూడఁ బలికితివా?

ముకుం:—ఏదియైన ఘనకార్యము మనంబున సంకల్పించుకొని, వెళ్ళు చుంటివా యేమి?

శివ:—ఘనకార్యమేమియులేదు. అనుదినమును బోవుచుండు గృహ మునకే.

ముకుం:—అనగా నాకర్థము తెలియలేదు.

శివ:—నీకా! అర్థము దెలియనిది

ముకుం:—సుందరి గృహమునకేకదా!

శివ:—నీకుఁ దెలియనిదేమున్నది?

ముకుం:—మిత్రమా! అయిదు నిమిషములు గూర్చుందువా?

శివ:—మధ్యాహ్నసమయమున సావకాశముగఁ గూర్చుండ వచ్చును గదా!

ముకుం:—సుందరి యింటికి యించుక యాలశ్యముగా వెళ్ళగూడదా యేమి ?

శివ:—నే నీరోజున నెనిమిదిగంటలకు సరిగా వచ్చెదనని చెప్పియుంటిని. అది నాకై వేచియుండును,

ముకుం:—శివశంకరా ! బాల్యస్నేహితుఁడను, సహపాఠిని. అగుటం జేసి, నీతోఁ గొంతవఱకు ముచ్చటించఁ దలచితిని.

సీ. సకలశాస్త్రంబులు ♦ సమకధిశ్రద్ధతో
సజ్జనుల్ నుతియింపఁ ♦ జదివినావు
చదువు లేగాక ♦ భాషాసాగరంబును
గుంభసంభవురీతిఁ ♦ గ్రోలినావు
గ్రోలు టేగాక స ♦ త్కులధర్మములనెల్ల
సంపూర్తిగాఁ జూడ ♦ జాలినావు
చూచుటయేగాక ♦ నాచరణంబు సం
దుంచుచుఁ గొన్నినా ♦ ళొప్పినావు
తే. గీ. అట్టినీవేడ కటకటా ♦ యాటవెలఁది
మోహసాగరంబున నిట్లు ♦ మునుగువేడ
నిజకులాచారధర్మముల్ ♦ నీటఁగల్పఁ
దలఁచితో ! యిదినీకును ♦ దగదుతగదు.

నేను నిరంతరమును నీయభివృద్ధిఁ గోరుచుండినవాఁడ నగుటం జేసి, యిట్లు జెప్పసాహసించితిని.

సీ. కనుసైగలను జేసి ♦ ఘనమోహపాశంబు
నందుదగుల్కొను ♦ నట్లు జేసి
యింటికిఁ జేరగా ♦ నిచ్చి, కపటమైన
వలపును జూపించి ♦ పలువిధముల

మృదువాక్యములచేత ♦ మెప్పించి, తృటికైనఁ
దన్నెడబాసిన ♦ దాళజాల
నట్లునటించుచు ♦ ననురాగచేష్టలఁ
జూపుచుహితవున ♦ నోపుకొలది

తే. గీ. విటునిచిత్తంబుగఱగించి ♦ విత్తమెల్ల
సంగ్రహించి, తుదకు వృద్ధ ♦ జననిచేత
నవ్వస్తిఁజెప్పించునవ్వారి ♦ సతినిఁజేర
దగునె? యక్కటానీవంటి ♦ ధర్మగుణులు.

శివ:—

తే. గీ. నీవువచియించుమాటలు ♦ నిశ్చయంబు
గణికలందున నుండుట ♦ కాని, యావె
లందులకును సుందరియైన ♦ సుందరికిని
మిగుల భేదంబుగలదయ్య ♦ జగతియందు.

మిత్రమా! నీవు సుందరిసంగతి పూర్తిగ నెఱింగినవాడవు కాక పోవుటజేసి యట్లు బలుకుచుంటివి. అది సామాన్య వేశ్యలవంటిదికాదు.

మ. అవనీశాగ్రణికిన్ సతీమణిగఁజేయం ♦ గామనంబందు, నెం
చి; విశేషంబుగ యత్నమున్సలిపి, రా ♦ జీవాక్షినీభంగినిన్
భువివేశ్యామణిగా నృజంచెఁగమలో ♦ ద్భూతుండు; నద్దానికే
ను వయస్యా! యెఱిఁగింపఁజాలగతమున్ ♦ మామ్మాటికిన్నమ్ముమా.

అది వేశ్యయైనను నాయందు సహధర్మచారిణీ వ్రతము నవలంబించి యున్నదని నేను నొక్కి వక్కాణింపఁ గలను.

మా:—మిత్రమా! సమస్తము దెలిసిన నీ వెంతయజ్ఞానాబ్ధిలో బడుచుంటివి.

"సీ. చింతపండాదిగాఁ ♦ జిల్లర వెలలేక
వెచ్చమిచ్చెడి వైశ్య ♦ విటుఁడొకండు
పునుగత్తరువు గులా ♦ బ్బొడిజవాజి కగాట
వాసనలకు ఉబ్బె ♦ వాఁడొకండు
చీరలురవికలు ♦ చీటితానులు నిచ్చి
వచ్చు నేస్తపుసాలె ♦ వాఁడొకండు
కోరినవస్తువుల్ ♦ కొఱఁతలేక యొసంగు
గల యిష్టుఁడగు సావు ♦ కారియొకఁడు
గీ. ఇంక విటులెందఱో వెల ♦ యింతులకును
వారిసుఖభాగ్యపదవి యా ♦ బ్రహ్మకెఱుక"

అని గణికాగుణ ప్రవర్తన తారావళియందు నీవు చదివిన పద్యము మఱచిపోయితివా యేమి!

శివ:—ముకుందశాస్త్రీ! గ్రంధములయందు గవులు రచించిన వానిం బట్టియా నీవిట్లు బలుకుచుంటివి.

సీ. చింతామణీ వార ♦ కాంతాయుతుండైన
బిల్వమంగళుమాట ♦ వినఁగలేద
నిరతంబు ధనకామి ♦ నీ లోలుడైనట్టి
కాళిదాసుని జూడ ♦ గాంచలేద
వెలవెలందుల పొందు ♦ కలితమోక్షమనిన
శ్రీనాధుస్థితి జెవిఁ ♦ జేర్పలేద
పణ్యాంగనాస్నేహ ♦ భాగ్యంబునందూగు
ధూర్జటినడతలు ♦ దోచలేద
తే. గీ. గ్రంధములకేమి యెన్నైన ♦ వ్రాయవచ్చు
నిజమునరయంగ నొక్కింత ♦ నిర్మలాత్మ

డైన కవిరాజులేడయ్య ♦ యవనియందు
కవుల వాక్యములు దలపఁ ♦ గాఁబనేమి.

మధుం:—నీవికటప్రశ్నములకు నేనేమియుఁ బ్రత్యుత్తర మీయఁజా
లను. మంచిసంగతులనే యేల యుదాహరణముగా దీసికొన
రాదు.

సీ కులకాంత నెడబాయు ♦ వలపు మందులఁ బెట్టి
విటుల జేరగదీసి ♦ విత్తమే ప్ర
ధానముగఁ దలంచి ♦ ధర్మవిచారణ సేయక
మదిలోన ♦ రోయకుండ
కుంటిదైనను మఱి ♦ గ్రుడ్డిదైననువేళ
పాళలు జూడక ♦ పశులరీతి
గలయుచుండు గణిక ♦ కాంతల కనురాగ
మేరీతినలవడు ♦ నెవ్వరైన

తే. గీ. విన్న నమ్ముదురే దీని ♦ బేలనఖుడ
దెలిసియుండియు సర్వంబు ♦ బలికెదేల
యిల్లు; నీవుంచుకొనినట్టి ♦ యింతివేశ్య
కులమునందున జన్మించి ♦ యలరలేదె.

ఉ. ఎందఱిఁ జేరదీసె, మఱి ♦ యెందఱితోడ రమించి మించె, నిం
కెందఱి గొంపలార్చె; విటు ♦ లెందఱి జోగులుగాఁగఁ జేసె; నిం
కెందఱి ధర్మపత్నులను ♦ నేడ్వఁగఁ జేసెను నీదువేశ్య; యా
యింపుని భాస్య వర్తనము ♦ నెవ్వరెఱుంగరు మిత్రరత్నమా.

కర్తపురమున నెందఱికి సన్యాసమిచ్చెనో! ఇంతయేల? మన
కన్నులముందు సూర్యనారాయణ యదుగంటిపోవుట కెవ్వరుకారణము.

తే. గీ. మంచికులమునజననంబు ♦ గాంచి; పూర్వ
దత్తమైనట్టి ధనముతో ♦ దనరి; కన్న
మిన్నయుంగక, వారకా ♦ మినినిమఱగి
నేడుజోగియై తిరుగుట ♦ జూడలేదె.

మ. "ధనమా పోవును; మానమా చెడును; సం ♦ దానెత్తిపై కెక్కు; లో
కనుమానింతురు తల్లిదండ్రులు; కులం ♦ బావన్నరుం దక్కు; నూ
తనమాంద్యమ్ము ఘటిల్లు; బంధుగులు సం ♦ తంబొప్పనిందింతురో
మనమా వద్దిక నాదు మాటవినుమా ♦ మర్యాదగా పాడుమా."

అని నీవు శ్రవణానంద గ్రంథమున జదివిన పద్యము జ్ఞప్తికి దెచ్చుకొనుము. సకలమెఱిఁగిన నీకు నేనింతకన్న నేమియుఁ జెప్పఁజాలను. పిదప నీయిష్టము.

శివ:—మిత్రమా! నీవు చెప్పినవాక్యములకు నాకొంతయుఁ గోపము లేదు. కాని, సూర్యనారాయణకును నాకును హస్తిమశకాంతరము. ఆతడవివేకి యగుటం జేసి యుట్టిస్థితినందినాఁడు. సుందరి హృదయతత్త్వము నాతఁడెఱుంగలేదు. (ఇంచుకయూరకుండి) ఇప్పుడీ యనవసరమైన చర్చయేల? నాకవసరమైన పని యున్నది, మఱియొక సమయమునఁ గలసికొందము.

ముకుం:—ఎప్పుడు కలసికొనినను నేనువచించు వాక్యము లిట్టివే కానిమ్ము. (నిష్క్రమించును.)

(సత్యవతి—ప్రవేశము.)

సత్య:—(శివశంకరునిఁ జూచి) నాథా! ముకుందశాస్త్రి యేమియో చెప్పుచున్నాడే.

శివ:—ముకుందశాస్త్రికిని నీకును బనియేమున్నది.

సత్య:—మీరెంత చెప్పకపోయినను, నేను వినలేదని తలంచితిరా యేమి. సుందరింగూర్చియే గదా యాతఁడు చెప్పుచున్నాడు. మీ శ్రేయమునుగోరి యాతఁడు చెప్పు వాక్యములఁ బాటింపుఁడు. అది యట్లుండ మధుపానవిషయమై నేఁజేయుచున్న ప్రార్థన నంగీకరింపకుండిరి. మీరు మధుపానమునకు నలవాటుపడుటయే గాక, సుందరినిగూడ మఱిగి నన్నొక దాసికంటె నతినీచముగఁ జూచుచున్నారు. మీరు నా యెడల నిష్కరుణవహించి యున్నందులకుఁగూడ నేను విచారింపను. తిట్టినను, గొట్టినను మీరే నాకు దిక్కు. కాని మధుపానాది గుణంబుల మాని కులగౌరవంబును గాపాడుఁడు. పాపంబులకు నంతవంటిదియు, దుర్వ్యాసనలకు నిలయంబును, మర్యాదమంటపుటకు దంటయు, నగు నీ మద్యపానము మీరేల మానరు. దీనివలన నెంతద్రవ్యము నష్టమగుచున్నదో మీరేల యరయకుండిరి? ఉన్న ధనమంతయు నిట్లు వ్యయమైనపిదప మనల నెవరుచూతురు. ప్రాణేశ్వరా నామనవి వినుఁడు.

శివ:—నీమాత్రము తెలివి నాకులేదని తలంచుచుంటివా యేమి? నేను నిన్ను నీచముగఁ జూచుచుంటినని పలికితివి. నావలన నీకుఁ గొఱంతయేమి? నగలులేవా? వస్త్రములులేవా? కడుపునిండ కూడులేదా? నావిషయమై నీవు గుందనేల?

సత్య:—నాకట్టి కొఱంత యేమియునులేదు. కాని, మీరు దుష్కృత్యములఁ బొందఁబోవుచుండుటయే కొఱంత.

మ. ధరణీదేవకులంబునం బొడమి శా ♦ స్త్రజ్ఞానముం గాంచి ; భా
స్వరకీర్తింగొన జాలునీవిటులు వే ♦ శ్యాలోలతం జిక్కి ము

మక్కడులతో మిత్రులఁగూడి త్రాఁగుటకు వె ♦ చ్చించెట్టివిత్తంబు ; కు
దకనేరీతిని నుండఁగాఁగలవు నా ♦ థా ! నీవె వాక్రుచ్చుమీ.

సీ. సద్గుణుండౌ శివ ♦ శంకరుండిట్టివా
 డాయెగా నెట్టు వా ♦ క్యంబులకును
భూసురుండేమి ? యా ♦ రా సుర త్రాగుటే
 మని పురమున్న స ♦ జ్జనులనుడికి
విద్యాధికుండిట్లు ♦ వేశ్యలఁగూడుచు
 నెగడు టేమనియాడు ♦ నిందలకును
అఖిలశాస్త్రార్థ ర ♦ హస్యసంవేదియై
 జూదమాడు నెట్టు ♦ వాదులకును

తే. గీ. నెట్లు దలయెత్తి మెలఁగుదు ♦ నేమిసేతు
 నెందుఁజొత్తును ; నామాట ♦ నింతయైన
 చెవిని జేర్పకయుంటివి ♦ జీవితేశ
 సకలమెఱిఁగియు నీభంగి ♦ సలుపనగునె.

(ఇంచుక యూరకుండి) నాథా ! నామాటలకుఁ బ్రత్యుత్తర మీయరేల ? మిమ్మనుసరించి తిరుగు స్నేహితు లెల్లరును ద్రవ్యాపేక్షచేతనే యని భావింపుడు. మీరు నిరనులయినచో మిమ్ముఁజూచువా రొక్కరు నుండరు. నాయందు కృపవహించి యీదుర్వృత్తుల మాని యశంబుఁగనుఁడు.

శివ:—(ఇంచుక కోపమున)

ఉ. ఓసి దురాత్మురాల ! పడి ♦ యుండక యొక్కడ నాకునిట్లు, నే
 బాసు భళావినీతులను ♦ బల్కఁగసాగితి వేమనందు, రా

కాసివలెన్ నిరంతరము ♦ కానివిధంబునఁ జాలుఁ జాలు, నీ
వీసరణిఁ బచించుటది ♦ యెంతయు నొప్పదు యూరకుండుమీ.

నాకు నీవు బుద్ధులు గఱపనేల. నాసంగతి నాకుఁ దెలియదా? అనవసరమైన విషయములందు నీవెప్పుడును జోక్యము గలిగించుకొనకుము. పొమ్ము. (నిష్క్రమించును.)

సత్య:— అక్కటా! నేనేమి సేయుదును.

(నిష్క్రమించును.)

రంగము:- [రాజవీధి:— సురాపానమత్తచిత్తుండైన శివశంకరుండు ప్రవేశము.]

శివ:— ఆహా! ఆకాశమున నక్షత్రమొకటియైనఁ గానిపించుట లేదు. మబ్బు దట్టముగ గ్రమ్మినది. ఏమి యురుములు! ఏమి మెరుపులు! వహ్వా! నగరమంతయు నిశ్శబ్దముగ నున్నది సుందరీ! సుందరీ! ఏమి మాట్లాడవు? అబ్బా! ఏమియులుక! నీ వలుకబూనిన నేను సైచియుందునని తలచితివా యేమి? ఏదీ! ఇక మారుబల్కక రమ్ము. అదిగో! మీయమ్మకు నల్లమందు అయి పోయినదని యూ పలుకుచుంటివి. ఇంతేకదా! వెధవ నల్లమందు. ఇదిగో! ఈ రెండురూపాయలను తీసికొని దాసిని నల్లమందునకు బంపుము. తెలిసినదా? (పరికించి) ఏమిది! నే నిప్పుడెక్కడ నున్నాను. సుందరియింట్లో లేనె. జగమంతయు నిట్లున్నదేమి? వెధవ సూర్యనారాయణను నేను సుందరియింట ప్రవేశించి యీడ్పించివేసినాను. వానికిని నాకును నక్కకును దేవలోకమునకును నున్నంత భేదమున్నది. ఈ విషయమున సూర్యనారాయణ నన్నుఁగూర్చి యేమయినా కుట్రఁజేయునా?

చేయుని! డొక్క బ్రద్దలు సేయునా? ఒరే! జాగ్రత్తగా మెలంగుము. (ఇంచుక నడచి) ఈశ్వర సృష్టియంతయుఁ జిత్రమే. అంతయు మాయయే. ఆపరమేశ్వరుఁడు జీవులను దోలుబొమ్మలుగఁ జేసి యాడించుచున్నాడు. నన్ను సుందరి నిశ్చయముగా దోలుబొమ్మగఁ జేసి యాడించుచున్నది, సుందరీ! నీవు జాణవు. నన్నుఁ గట్టివేసినావు. (నవ్వుచున్నాడు) నీవు వట్టి వెఱ్ఱిముండవు కల్లకపటము తెలియఁగని యమాయకురాలవు. నిన్నుఁజూచిన నాకు మిగుల జాలి గలుగుచున్నది. (ఏడ్చును) దైవంబు లందఱిలోను రాముడే మంచిదైవము. పిలువగానే పలుకును. (రామునినుద్దేశించి)

మ. అపరాధంబుల వార్నిశంబులు మదీ ♦ యంబైన దుర్బుద్ధిచే
విపరీతంబుగఁ జేసినా డనుభవ ♦ ద్విఖ్యాతకారుణ్య దృ
ష్టిపథంబందున నన్నుఁబెట్టి యిఁక ర ♦ క్షింపంగ దేతండ్రి, నే
నపవిత్రుండఁ బవిత్రుఁజేయఁదగు రా ♦ మా! భక్తకల్పద్రుమా

సెబాష్. పిలువగానే పలికినాడు. అదిగో! శివశంకరా! నీవు చేయుచున్నపని చాలామంచిదని పలుకుచున్నాడు. నిట్టలప్రకాశదాను, వేమన్న మొదలగువా రీమార్గముననే తరించిరని చెప్పుచున్నాడు. జాతీయాభ్యుదయ రహస్యమంతయు నిందే యున్నదనుచున్నాడు. (నడచుచు) ఎవరువారు? పలుకరేమి? (తొందరగా నడుచుచుండగాఁ గాలికి దెబ్బతగులును) భేష్. రాయి ముక్కలయినది. రోగముకుదిరినది. నాశరీరము యుక్కువంటిదని దానికి తెలియలేదు. (కూర్చుండి తూలుచు) మనస్సు నిరంజనము. నిరామయముగా నున్నది (నేలపై నొఱగును?)

[సత్యవతి—వెంకటలక్ష్మి—ప్రవేశము.]

వెంక:—తల్లీ! ఈ రాత్రి సమయమునఁ బడుచు లేచుచు నెంతయు వస్థఁబడుచుంటివమ్మా!

సత్య:—వెంకటలక్ష్మి! ప్రాణేశ్వరునిపై నున్నభక్తి నాకీయంధకారము పంచు వెన్నెలవలెనే యున్నది. ఇంతకును నాథుఁడెచ్చట నుండునో కదా!

వెంక:—ఆయనయెక్కడ నుండును. సుందరియింటనే యుండును. మీచిత్తమున భయమందుదురుగాని, యాయనకేమియుభయములేదు. (దిక్కులుచూచి) అమ్మా! చీకటిచే దిక్కులే కనిపించకయున్నవి. మబ్బుగూడ వేసినది. ఆడవాళ్ళము వచ్చితిమి మనకేమి యాపద కలుగునో.

సత్య:—నిష్కల్మషచిత్తనగు నేనుండగా నీకుభయమేమి ఆసుందరి యిల్లు యిక్కడకు దగ్గఱనే యున్నది.

వెంక:—ఆభోగము ముండ యింటికి మీరు పోవుదురా?

సత్య:—పోయినఁదప్పేమి నాభర్తకొఱకుఁగదా!

(శివశంకరుఁడు పడియుండును.)

శివ:—నాచిత్తమిప్పు డతినిర్మలముగ నున్నది. నేనిప్పుడు ధ్రువమండలమునుగూడ దాటిపోయినట్లున్నాను. అరుగో! సప్తఋషులును నన్నుఁజూచి తెల్లమొగములు వేయుచున్నారు.

వెంక:—(సత్యవతినిఁజూచి) అమ్మా! బాబుగారిమాటలవలె నున్నవి.

సత్య:—నేనును నదియే చూచుచున్నాను.

శివ:—ఎవరువారు చోరులాయేమి. ఈ శివశంకరుఁడు చోరులకును గీరులకును భీతిల్లువాఁడు కాడు. రండు నేనిప్పుడు సహస్రమదగజ సత్త్వుఁడనై యున్నాను.

సత్య:—వెంకటలక్ష్మీ! నాథుఁడే సందియములేదు. అక్కటా ఈతఁడిప్పుడున్న స్థితి కేమని వగతును? (ఇంచుకయూరకుండి) ఇచ్చట విచారించుచు నుండనేల వెమ్మదిగా నీయనను గృహంబునకుఁ దోడ్కొని పోవుదము. (శివశంకరుని సమీపించి) నాథా!

శివ:—సుందరియా యేమి?

వెంక:—బాబూ! ఇట్లుంటిరేమి! ఎవ్వరైనఁ జూచిన నవ్వరా? ఇంటికిరండు.

సత్య:—

మ. అకటా! ఏమనిచింతబొందుదును నా ♦ థా మద్యముద్రావి జ్ఞ
స్తికిదూరంబయి వెఱ్ఱివానిపలె నీ ♦ వీధింబడంగాంచి శం
కక నిందింపదె సజ్జనప్రకర మిం ♦ కంజాగు సేయంగ నే
టికి రారమ్ము గృహంబు జేరగను బా ♦ ధింపంగనేలా ననున్

నేను బ్రదికియున్నంతవఱకును మీరీ సురాపానము మానరు. మీరు సంపూర్తిగ నిందపాలుగాక మునుపే నేను మరణమందుట మంచిది.

వెంక:—అమ్మా! మీరీసమయమున నేమియు మాటలాడకుఁడు. (శివశంకరునిఁజూచి) బాబూ—లెండి (చేయిబట్టుకొని లేవదీయును)

శివ:—నన్నెక్కడికి గొనిపోవుదురు.

వెంక:—బాబూ! కేకలువేయకరండి. అయ్యా! మీరాప్రక్కనుండుఁడు.

(శివశంకరుని గృహమునకుఁ దీసికొనిపోవుదురు)

రంగము:—[శివశంకరుని గృహము ప్రవేశము విచారముతో
శివశంకరుఁడు.]

శివ:—(తనలో)

తే. గీ. కలధనంబెల్ల నవ్వార ♦ కామినికిని
హితులకు; మధుపానమునకు ♦ నించుకైన
వెనుకముందులు జూడక ♦ వెచ్చఁబెట్టి
నాఁడ; సింకేమి గావించు ♦ వాఁడ నిపుడు.

చేతధనంబున్నంతవఱకుఁ బూర్తిగఖర్చుపెట్టితిని. ఇప్పుడొక్కకాసైనఁ జేతలేదు. అవసరమువచ్చినప్పు డొక్కకాసైనను గానిపించదు. ఇప్పుడవసరమునకై యెవ్వరినడుగుదును.

సీ. "బ్రాందిషాపు" నకును ♦ బాకీనిఁ దీర్పంగ
నద్దెవచ్చెడు కొట్లు ♦ నమ్మినాఁడ
మేలూరు ధనకాంత ♦ యేతెంచినంతనే
పొలమమ్మి ద్రవ్యంబు ♦ బోసినాఁడ
పిలువంగ స్నేహితుల్ ♦ వీలుగాదనకేగి
ద్యూతమందున విత్త ♦ మోడినాఁడ
నిముషంబు నెడబాయ ♦ నేరక సుందరి
కెంతో ధనంబును ♦ నిచ్చినాఁడ
తే. గీ. నిన్ను నమ్మితి మన్న స్నే ♦ హితులకెల్ల
వలయు ధనమిచ్చి మోదంబు ♦ గొలిపినాఁడ

చివఱ కొక రూకయైనను ♦ జేతలేక
వగపుబొందుచు నీరీతి ♦ మిగిలినాఁడ.

అవసరమువచ్చినప్పుడు నాయొద్ద సొమ్ములేకపోయినప్పు డేదైన విక్రయించియైన యవసరము గడపుకొంటినిగాని, యెన్నఁడును నొరుల నడిగి యెఱుంగను. ఏదియైన విక్రయించుదమన్నను నేమియునులేదు. గృహము నా భార్యపేరనుండుటంజేసి దానిని విక్రయించుటకుఁగాని, తాకట్టుబెట్టుటకుగాని నాకు స్వాతంత్ర్యములేదు. ఎవరిదగ్గఱకైనఁబోయి ఋణమడుగుదమన్నచో, నే నాస్తినంతయువిక్రయించిన సంగతి యంద ఱును నెఱింగియుండుటయేగాక, యెన్నఁడును నప్పు నడిగి యెఱుంగని నేనిప్పుడడిగితినేని వారనుమాన మందుదురు. అక్కటా! ఏమియును దోచకున్నది. రేపు సుందరియింట జరుగనున్న బంధువుల విందుకై సొమ్మిచ్చెదనని పలికితిని. దాని నెట్లీయఁగలను. నేటి దినమున మద్య పానమునకుఁగూడ డబ్బులేకున్నది కదా!

తే. గీ. వెలవెలందియింటను రేపు ♦ విందుకొఱకు
వలయుద్రవ్యంబునీకున్న ♦ భంగమగును
గాదెకార్యంబు; దానిపై ♦ గణికతల్లి
కాగ్రహంబుజనియించు నా ♦ యందునకట.

చదువుకొన్నది యగుటచే సుందరి సరసురాలు. నాయం దతి గౌరవము, మోహము, ననురాగము గలిగియుండుటయే గాక, యెన్న డును గట్టిగా నోరువిప్పి యిదికావలయు నది కావలయునని యడిగి యెఱుంగదు. నేను దీని గృహమున నడుగుబెట్టకపూర్వము, దీని ప్రవ ర్తన యెట్లుండెనో తెలియదుగాని, నేను వచ్చిన పిదప, నితరపురుషు లను గన్నెత్తియైనఁ జూడకుండెను. మాయ మర్మము లెఱుంగని

ముద్దరాలు. వేశ్యలలో నిట్టి సద్గుణములు కలదాని నెందును జూచి యెఱుంగను. అట్టిదాని కోరికల దీర్పకయుండుట నాకెంతయుఁ జిన్నతనము కదా. (ఇంచుక యూరకుండి) ఏవిధముగ నైన నేను నాభాగ్యమును సుందరి కొఱకును గొంతవిత్తము సముపార్జింపవలయును. (ఆలోచించి) సరే! ఆలోచించుచు నిట్లుకూర్చుండినందువలనఁ బ్రయోజనము లేదు. నాకిప్పుడొక చక్కని యుపాయము తోఁచినది. ఆయుపాయము సాగెనేని యిప్పటి యవసరముతీరును. (ఎదుటఁజూచి) అదిగో! నాభార్య వచ్చుచున్నది. ఈమెయొద్ద నాతంత్రమును బ్రయోగింపవలయును.

[సత్యవతి—ప్రవేశము.]

సత్య:—(తనలో) ఏమి కారణమో గాని నేడు నాథుఁడు గృహమునందే యున్నవాఁడు. (పరికించి) దీర్ఘాలోచన తత్పరత యీతని మొగంబునఁ గన్పట్టుచున్నది. (సమీపించి) మనోహరా! అనుదినంబును నుండు సంతోషము మీ మొగంబున నేడు గానిపించక యుండుటయే గాక, యెందులకో విచారించుచున్నట్లున్నారు. ఈ నేవకురాలం దులకుఁ గారణం బెఱుంగనగునే?

శివ:—(తనలో) నా యుద్యోగమున నెమ్మదిగాఁ బ్రవేశించెదగాక. (ప్రకాశముగా) రమణీ! నేను వట్టి నిర్భాగ్యుడను.

మ. మదిరాక్షీ ఘనసాధ్వివైన నిను నం ♦ భావించుచున్ జూడకే
మదిరాపానముననన్ మెలంగి వెలభా ♦ మారత్నముం జేరి, దు
ర్మదమీాకన్నుల గప్ప స్నేహితులఁ జే ♦ రందీసి, నేడిట్లు గ
ష్టదశంబొందితి ద్రవ్యమంతయును, వె ♦ చ్చంబెట్టి నిర్భాగ్యతన్.

నాకు సురాపాన మలవడకపూర్వము నీవేమి సౌఖ్యమందితివో కాని, తరువాత, నేటివఱకును నీవు నావలన సౌఖ్యమే యెఱుంగవు. సాధ్వివగుటంజేసి, నేను సురాపానము సేయుచుండినను, వేశ్యా ప్రియుండనై యుండినను సైరించి నాసేవఁ జేయుచుంటివి. తరుణీ! నీ ఋణము నేనన్ని జన్మములకైనను దీర్పఁజాలను. కాని నేను నీయెడల జేసిన యకృత్యంబులను మఱచి నన్ను మాత్రము మఱచిపోవలదు.

సత్య:—నాథా! మీరిట్లు బలుకుటకుఁ గారణమూహింపఁ జాలక యున్నాను. ఆవిషయమై మీకిప్పుడేల చింతకలుగ వలయును.

శివ:—సర్వమునునైన పిదప చింతగాక మఱేమున్నది ఇంకనాకు బ్రదుకు నందేరోత పుట్టినది.

చ. పలికితివీవునాకుఁ బలు ♦ భంగులఁ ద్రాగుడు మానుమంచు నీ
పలుకులు విశ్వసింపక వి ♦ పద్దశఁబొందితి నేమిసేతు నీ
పలుకులు సత్యమయ్యెఁగుల ♦ భామనునిన్ను నిరాదరించి; యా
వెలఁదిని సుందరిన్ మఱిగి ♦ విత్తమునంతయు వెచ్చఁబెట్టితిన్.

సత్య:—(తనలో) ఇప్పటి కీతఁడు పశ్చాత్తాపమునంది నాఁడు భగవంతుఁ డీతనికి నేటినుండి మంచి బుద్ధినిఁ బ్రసాదించుగాక (ప్రకాశముగా) ప్రాణేశ్వరా! గతించినదాని కిప్పుడు విచారించి నందువలన బ్రయోజనమేమి యున్నది. ముందు కర్తవ్యమును జూడుడు.

శివ:—కర్తవ్యమేమున్నది. ఇంక నెమ్మదిగా నేనీ ప్రపంచమునుండి దాటి పోవుమార్గముజూచు కొనుటయే కర్తవ్యము.

సత్య:—అక్కటా! ఎంతమాట చెప్పితిరి. ఈ దీనురాలు యట్టివి చూడగలదా? అయినను మీకిప్పుడంత యవస్థయేల వచ్చెను

శివ:—రమణీ ! సమ స్తమెఱింగిన వాడనయ్యు కులధర్మమును మఱచి మద్యమానుద్రావుచు వెలకాంతకుఁ జిక్కి సకల సంపదలను గోలుపోయితిని నిందయూ వచ్చెను. ఇంక నేను జగంబునఁ దల యె త్తి యెట్లు మెలంగగలను.

సత్య:—నాథా !

చ. జరిగినదానికీగతి వి ♦ చారము జెందిన లాభ మేమి ; సుం
దరికిని మీారొసంగిన ధ ♦ నంబును మిత్రులుగొన్న ద్రవ్యముల్
మరలలభించునే యికను ♦ మానసమందున ధైర్యమూనియే
కరణినొ వెళ్ళదీయుదము ♦ కాలము కాగలకార్యమద్దియే.

శివ:—ఇప్పుడునాకు వచ్చిన యాపదనుండి దాటినఁగదా కాలమెట్లో గడప నెంచుట.

సత్య—ప్రాణేశ్వరా ! ఉన్నదంతయు నైనపినప నింకను నాపదయే మున్నది ?

శివ:—కన్నుగానక చేసిన ఋణములవలనఁ గలిగిన చిక్కులన్నియు దీరినవి; కాని యొకటిమాత్రము నిలిచిపోయినది. అయ్యది నేను నేటి సంధ్యాసమయములోపుగ నీయకయుంటినేని, వారు నన్ను న్యాయస్థానమునకుఁ గొనిపోవుదురు. దానివలన నేను నిన్ను మరలఁజూడగలుగుదునో లేదో యని విచారించుచున్నాను.

సత్య:—అది యేవిషయమైన ఋణమో యెఱుంగవచ్చునా?

శివ:—దుష్కార్యము లనేకములు చేసిన నేను నీయొద్ద సిగ్గువిడిచి యేల చెప్పకుందును! ఇయ్యది మద్యపాన విషయమై జేసిన ఋణమే.

సత్య:—నాథా! ఇంతవఱకును లోకులు మిమ్ము రహస్యముగ నేమని చెప్పుకొనుచుండిరి. ఇప్పుడు మీరీవిషయమునుగూర్చి న్యాయస్థానమున కరిగితిరేని, లోకనిందకు మితిలేకయుండును. మీ కష్టమే నా కష్టము. మీ సుఖమే నా సుఖము. మీరు నాయం దింతవరకును నిరాదర భావము వహించియుంటిరిగాని, నేనెన్నడును మీయందు హేయభావమున నున్నదానను గాను. మిమ్ము సన్మార్గవర్తనులుగాఁ జేయుమని నిరంతరమును నేను పరమేశ్వరునిఁ బ్రార్థించుచున్నదాన. భగవంతుఁడు నాయందను గ్రహించి నేటికి మీకుఁ బశ్చాత్తాపముగలిగించినాడు. ఇకనైనను నాకు మీపాదసేవయొసంగి కృతార్థురాలిగఁ జేయుఁడు. ధనములేకపోయినచో బిచ్చమెత్తుకొనియైన సుఖముగాఁ జీవించవచ్చును. మీరు "అప్పులవారి" చే న్యాయస్థానమునకుఁ దీసికొనిపోఁబడుచుండ నేనుజూచి సహింపఁజాలను. ఆఋణ మొత్తమెంత?

శివ:—ఎంతయైననేమి? ఇప్పుడేమిచేయగలము!

సత్య:—కర్తవ్యమూహింతము. సెలవిండు.

శివ:—నాలుగువందల రూప్యములు.

సత్య:—అయినదానిలో నిదియొకటి మీకంటెనాకుఁ గావలసినదేమున్నది? మనోహరా! ఈఋణముతీర్చుటకు నాయొద్దనున్న కంటెయు, నొడ్డాణమునుదప్ప మఱేమియులేవు. మీరుచెప్పిన మొత్తమున కివి సరిపోవును.

శివ:—(తనలో) నాచిత్తమునకిప్పుడు ధైర్యముకలిగినది. (ప్రకాశముగా) నారీమణీ! సిగ్గులేక నేనుజేసిన యకృత్యములు చాలవా? నీవస్తువులుగూడ విక్రయించవలయునా? చాలుఁ జాలు.

సత్య:—నాథా! మీరు సందియమందవలదు. మీయిక్కట్టుతప్పుటయే నాకుఁ గావలసినది. (వస్తువులదీసియిచ్చును)

శివ:—హా! రమణీ! నేనెట్టి దారుణకృత్యము సేయుచుంటిని.

తే. గీ. విత్తమంతయుఁ బోయినన్ ♦ జిత్తమందు
చింతనందంగ లేదింత ♦ చిగురుబోడి
భవ్యభవదీయ గళమున ♦ వస్తువులను
గైకొనిన యందులకుఁ జింతఁ ♦ గాంచుచుంటి.

కానిమ్ము భగవంతుఁడింతటితోనైన మనకు సౌఖ్యము నిచ్చుగాక!


సత్య:—మీరు విచారింపక సత్వరముగ వీనిని విక్రయించి బాకీనుండి విముక్తులుగండు.

శివ:—(తనలో) వీనిని విక్రయించి యిందు కొంత సొమ్మును సుందరి కిచ్చి మిగిలినది. నామద్యపానమున కుంచుకొందుగాక తరువాత సంగతి జూచుకొందము. (నిష్క్రమించును.)

సత్య:—(ఇప్పటికినేను ధన్యురాలనయితిని. పరమేశ్వరుఁడు నాయందు గరుణించినాడు. ఈవస్తువులు పోయినను నాకుఁ జింతలేదు. నాథుని యాపద తప్పుటయే నాకుఁ గావలసినది. నాథుఁడు మద్యపానమునకుఁ జేయించుకొన్న సువర్ణపాత్రను నేను దాచి తినన్న సంగతి యాతనికిఁ దెలియనేలేదు. కాలక్రమమున నీ విషయమై యాతనికిఁ దెలిపి యొసంగెదఁగాక !

(నిష్క్రమించును.)

ఇది తృతీయాంకము.



సువర్ణపాత్ర.

చతుర్థాంకము

రంగము:—[సుందరిగృహము—ప్రవేశము—మనోరమ]

మనో:—(తనలో) ఎవ్వాంతసేపయినా కూసోడానికి తీరుబాటులేకుండా వుంది అస్తమానం ముసల్దాని నల్లమందుకని వోసారి, పొగ సుట్టలకని వోసారి, కూరలకని వోసారి తిరగలేక సచ్చిపోతూ వుండాను. సచ్చిపోవడానికన్నా తీరుబడిలేదు.

(పోలిసెట్టి—ప్రవేశము.)

పోలి:—(మనోరమను జూచి) ఈవాళమనోరమ పూర్తిగా ముస్తాబయిందే!

మనో:—ఓహో! బావయ్యగా రొచ్చారూ! ఈ ముస్తాబుచూసే నానన్నెక్కిరి పిస్తున్నారు. మీకుమల్లే మాకుమంచి గుడ్డలు యేలావస్తాయి సావుకారు గారు యిన్నాల్లనుంచి వత్తారన్న మాకేగాని కనిపెట్టుకొని వున్నదని ఒక కోకయినాకొని పెట్టడం లేదు. మనోరమా అని పనొచ్చినప్పుడు మాత్రంపిలుస్తారు.

పోలి:—నువ్వు మా పెద్దదానవు. నీకు కోకలకేవి తక్కువ. శివశంక రంగా రియ్యాడం లేదా యేమిటి.

మనో:—ఆయనజోలి మీ కెందుకు. మిమ్మల్ని అడిగినాను. మీ దయ.

పోలి:—ఇంతేకదా! (ఇంచుకయూరకుండి) సుందరియేది. ఒకసారి పిలువు. మళ్ళీ నేను తొందరగా వెళ్లాలి.

మనో:—మీ చేతులో పొట్లం యేమిటి.

పోలి:—నువ్వు సుందరిని పిలుద్దూ.

మనో:—(ఇంచుకనడచి) సుందరవక్కయ్యో! బొర్రబావయ్యగా రొచ్చారు.

సుంద:—(ప్రవేశించి) ఏమిటూ పిలుపు.

పోలి:—దానికి నాబొట్టుచూస్తే వేళాకోళంగా వుంది. ఈమాత్రంబొట్టు వుండబట్టే అన్నవస్త్రాలకు లోపం లేకుండా వుంది. లేకపోతే వుయ్యూర్యారు పంతులుమోస్తరుగా శంకరగిరిమన్యాలట్ట వలసిందే.

సుంద:—వెట్టిది. దానితో నేమిటండి.

పోలి:—అబ్బే! నేను హాస్యానికన్నాను. దానిమాటలకేమి. ఇదిగో! పుచ్చుకో. (ఒకపొట్లము నిచ్చును)

సుంద:—సెట్టిగారూ? ఇదియేమి?

పోలి:—నిన్న చెప్పలేదా! ఈవాళ మాబుల్లోడికి అన్నం ముట్టించాము. ఏవిటో యింట్లోచేసిన కాస్త పులిహోర, అరిసెలు, నీకోసం తెచ్చాను.

సుంద:—నామీద మీకు ఎంత దయ.

మనో:— పెద్దమ్మ పిలుస్తున్నట్లుంది. (నిష్క్రమించును)

పోలి:— మీ సూర్యనారాయణ ఈదారిని వచ్చాడు. ఇక్కడికి వచ్చాడా యేవిటి?

సుంద:— ఆయన యిక్కడ కెందులకు వచ్చును.

పోలి:— ఆయన్ని నువ్వీడ్చేసి నప్పటినుంచి దిగాలపడిపోయినాడు. ఏమో స్తరుగానైనా యెవరైనా అప్పిస్తారేమో అని తిరుగుతున్నాడు.

సుంద:— మీదగ్గిర కేమయినా ఋణమునకు వచ్చినాడా.

పోలి:— వస్తేమాత్రము నేను యిస్తానా యేవిటి. అవసరంగా కావాలనిన్నీ రెండువందల రూపాయలిస్తే, అయిదువందల రూపాయలకు నోటు వ్రాస్తాననిన్నీ చెప్పినాడు. ఇదివఱకు నేను యీలాటివ్యాపారం సుబ్బారావుతో పెట్టుకొని రెండుచేతులా చావుకొన్నాను. ఆసుబ్బారావు యీలాగే తాగుడుకోసం, వారిదగ్గిఱా వీరిదగ్గిఱా సొమ్ముతెచ్చి తుదకు దమ్మిడీలేక నలుగురిమొగాలు చూడడానికి గూడ సిగ్గేసి మూల కూర్చున్నాడు. వ్యాజ్యానికి వెళ్ళేటప్పటికి, తాగించి యీలాటినోట్లు రాయించారని డబ్బిచ్చినవాళ్ళకే మొప్పవచ్చింది.

సుంద:— నాకీగోలంతాయెందుకు?

పోలి:— శివశంకరుడి వ్యాపారముగూడా నన్నగించినట్టుందే.

సుంద:— నాకీసంగతులన్నియు నెట్లుదెలియును. ఏదియెట్లున్నను మీకు నామీద పరిపూర్ణ కృపయున్నఁ జాలును. నాకును నతనిం జూచిన నసహ్యముజనించినది. మీ మీదనున్న మోహాముచేత నాయనకు స్వస్థివాక్యముచెప్పుటకుఁ దలంచుచుంటినిగాని, మా

యన్ను పోరాటముచే నట్టిది చెప్పలేక యూరకుంటిని. నాజన్మ యున్నంతవఱకు మిమ్మోడబాయను. మీరుగూడ నాయందట్లే నిష్కపటహృదయముతో మెలంగవలయును.

పోలి:—(తనలో) దీనికి నాయందు నిజమైనమోహమువున్నది. లేక పోయిన నిట్లుపలుకదు. కాకపోతేయేమిటి? ఎంతబ్రాహ్మడైనా కోవటిచ్చినట్లియ్యగలడా యేమిటి.

మనో:—(ప్రవేశించి) సుందరవక్క-యో్యాయ్. చిదచంకరుడుగారొత్తు న్నారు.

పోలి:—కొంపమునిగిందే. ఇతఁడునన్ను చూచాడంటే బజారులో టముటమా వేస్తాడు.

సుంద:—మీరుభయమునందవలదు. నేను బాకీవుండుటచే నడుగుట కువచ్చెనని చెప్పెదును.

(శివశంకరుఁడు ప్రవేశించును.)

శివ:—(పోలిశెట్టినిఁ జూచి తనలో) ఏమిది! పోలిసెట్టి యిచ్చటనుం డెను? ఈతఁడుసుందరిపై భ్రాంతిచే వచ్చియుండెనా యేమి!

సీ. భూసురాలింగన ♦ ముపయిరోత జనించి
బోట్లపైఁ జిత్తంబు ♦ పోయెనేమొ
మృదువైన మేనుపై ♦ మదిరోసి తామర
పైన మిగుల కోర్కి ♦ బరగెనేమొ
మధురభాషణముపై ♦ మనసు విసిగికప్ప
యార్పులపైఁ గాంక్ష ♦ యలరెనేమొ
వరసుగంధాది ద్ర ♦ వ్యంబు లసహ్యమై
నీరుల్లిపై భ్రాంతి ♦ బారెనేమొ

తే. గీ. వివిధఫలహారముల్ గడు ♦ వెగటుదోచి
వెనగగుగ్గిళ్ళపైఁ బ్రీతి ♦ యొదవనేమొ
కానులు మొహరీలపయినఁ ♦ నీసుగలుగ
పిచ్చికొలతలపై బ్రేమ ♦ వెలసెనేమొ.

కాకున్న నీపోలిసెట్టి యిచ్చ్యేడకు రాబనియేమి? సుందరివిష యమై వారివీరిచే వినుచున్న మాటలంబట్టి నాచిత్తమొక్కింత యను మానముగ నేయున్నది. (ఇంచుక ముందునకు నడచును)

సుంద:—(లేచి—పోలిసెట్టినిఁజూచి) సెట్టిగారా! మీరు ప్రతిదినమును మాయింటిచుట్టును దిరగ నవసరములేదు. డబ్బు అందినవెంటనే నేనేపంపుదును.

పోలి:—అబ్బో! ఇది మహాతమాషామనిషి ఈ బ్రాహ్మడికి అను మానం తగలకుండా యిల్లాఅంది భేష్ దీనికితగినట్టు నేనుకూడా జవాబు చెప్పాలి (ప్రకాశముగా) ఈ మోస్తారుగా యెన్ని సార్లో చెప్పడమయినది. ఏంలాభం ఇల్లాగయితే మేమేమివర్త కం చేస్తాము. (నిష్క్రమించును.)

శివ:—(సుందరిని జూచి) సుందరీ! ఈతని గోలయేమి?

సుంద:—ఏమి చెప్పుదును? శిశువు చచ్చినను నమేధ్యపు వాసన పోవ లేదనునట్లయినది. సూర్యనారాయణగారు మాకుఁ గావల సిన సామగ్రి వీరికొట్టువద్ద తెచ్చుచుండుటవాడుక మనోరమ వెళ్ళి కావలసినవస్తువులు తెచ్చుచుండుటంజేసి తన లెఖల యందు నాపేరు వ్రాసినాడు.

శివ:—ఇదియా యీతని రాకకుఁ గారణము (ఇంచుకయూరకుండి) ఒకవేళ పోలిసెట్టికిఁగూడ సుందరిపైభ్రాంతిజనించెనేమో యని తలంచితిని.

సుంద:—(తనలో) ఈతఁడను మానమందెనా యేమి అయిన నేమి ? ఈతనిస్థితిగూడ మాఱినది. (ప్రకాశముగా) ఇన్నిదినముల నుండియు నాచిత్తవృత్తి నొక్కింతయు మీరెఱుఁగలేక పోతిరి కదా ! మిమ్ములనే నమ్మియున్న నన్నీరీతిఁ బలుకఁజెల్లునా ? చాలుఁ జాలు నాపై మీకిష్టము లేదేని వచింపుఁడు అంతియే గాని యిట్టి నిష్ఠురవాక్యము లాడవలదు.

సీ. నెలకుమున్నూరు యా ♦ కల కొసంగదనన్న
సుబ్బరావును గంటఁ ♦ జూడకుండ
కోరిన కనకంబు ♦ గుఱిపింతు నన్నట్టి
శ్రీధరరావును ♦ చేర్చకుండ
నీకొక్క సౌధంబు ♦ నిర్మించియిచ్చెద
నను భాగ్యవంతుల ♦ నరయకుండ
నొకనాటి పొందుకే ♦ యొప్పుగా గానుల
నిచ్చెదమనువారి ♦ నెంచకుండ
తే. గీ. మిమ్మునమ్మిన యందుకు ♦ నెమ్మనమున
సందియుంబంది నారిట్లు ♦ సరస చరిత
గాకయుండిన నిజముగా ♦ గణికవర్త
నంబరయశక్తుఁడౌనె యా ♦ నలువయైన.

మాతల్లి నన్నెన్ని చివాట్లు పెట్టుచుండినను మీయందు మోహము విడువలేక యుండిన కారణమున మీరిట్లనుమాన మందితిరి. మీరాపోలిసెట్టినిజూచి యనుమానమందినందులకునవ్వువచ్చుచున్నది.

శివ:— నేను హాస్యమున కన్న పలుకులకింత యాగ్రహము బూనెద వేల ? (ఇంచుక యూరకుండి) మీతల్లి నిన్నుఁ జివాట్లుపెట్టు

చుండెనని పలికితివి. నేను మీ విషయమునఁ జేసినలోప మేమున్నది. ఏనిముషమున నేది కోరిననది నాశక్తివంచన లేకుండఁ దెచ్చియిచ్చుచునే యుంటిని. మొన్న మీయింట జరిగిన కార్యమున కాసమయమున నాయొద్ద సొమ్ము లేకపోవుట చేతనే కదా నా భార్య కంటెయు నొడ్డాణమును విక్రయించి నీ కిచ్చితిని.

సుంద:— మీరు లోపము జేసిరని నేను జెప్పియుంటినా?

(తెరలో)

అమ్మాయీ! ఆవిషయము వారికిఁ జెప్పుము. లేకపోయిన నన్నాళ్ళని యీబాధతోఁ దీసికొనుచుందును?

శివ:— అదియేమి?

సుంద:— ఇంటిలో నవస్థ యేమని చెప్పుదును. మాయమ్మకున్న యుబ్బసపుదగ్గు నిమిత్తమై వైద్యుఁడు నూరురూపాయ లడిగినాడట. దానిఁగూర్చి మీకుఁ దెలుపుమని చెప్పినది. కావున దయయుంచి యిదికూడ సానుకూలము జేయుండు.

శివ:— (తనలో) ఇంతతొందరలో నీసొమ్మెట్లు వచ్చును. (ప్రకాశముగా) రమణీ! నిశ్చయముగా మీకీసొమ్ము అవసరమై యుంయుండవచ్చును. కాని, నాలుగురోజుల క్రిందనే నీకు మూడు వందల రూప్యంబు లిచ్చితిని. కావున, నిప్పుడే మరల నెచ్చట యింతసొమ్ము లభ్యమగును.

సీ. అడిగినంతనె మోద ♦ మందుచు వలసిన,
నవ్వస్తువుల్ నీకొ సంగలేదె

చీరెసారెలకునై ♦ చేరికోరఁగ బోల
మమ్ము ద్రవ్యంబు నీ ♦ యంగలేదె
కట్టుకానులపేరు ♦ కై పట్టుబట్టగ
గోరినవిత్తంబు ♦ గూర్పలేదె
వ్రతములన్న మఱి ♦ దె ♦ వంబులన్నను
ఋణమైనఁ జేసి ధనమీ ♦ యంగలేదె

తే. గీ. యింతయేటికి మున్నా ♦ కాంతదాల్చు
నగలఁగూడను దెగనమ్మి ♦ మగువమిన్న
విందుకనికోర నీకు నా ♦ నందమెసఁగ
నీయలేదె, మరలనిప్పు ♦ డెట్టులింత
సొమ్ము నమకూర్పగల్గుకు ♦ సుందరాంగి.

నే నిట్లంటినని నీవు కినుక బొందవలదు.

సుంద:—(తనలో) ఇంక నీతనివలన నొకకాసైన వచ్చుమార్గము లేదు. నెమ్మదిగా మా యమ్మ చెప్పినట్లు చేయవలయును. నేను చెప్పుటకంటె మాయమ్మచేతనే యాతనికి స్వస్తివాక్యము జెప్పించిన బాగుండును. (ప్రకాశముగా) శాస్త్రిగారూ! వ్రేలుమడచి చెప్పుటకు వీలులేకుండ మీరు నన్ను గనిపెట్టిరని చెప్పుట కావంతయు సందియము లేదు. కాని యిది యవసరమగుటచే మిమ్ము నడుగక తప్పదయ్యెను. కావున నాయందు దయయుంచి ప్రయత్నించఁ గోరెద.

శివ:—శక్తివంచన లేకుండఁ బ్రయత్నించెదను. పోయివచ్చెద.

(నిష్క్రమించును.)

నరహరి:—(ప్రవేశించి) అమ్మాయీ! శివశంకరుఁడు చెప్పుచున్న మాటలన్నియుఁ వినుచునేయుంటిని. ఇంక నీతనివలన మనకేమియుఁ బ్రయోజనము లేదు. నేనితనిని నెమ్మదిగా మనగృహమునుండి యుద్వాసన జేసెదను. రమ్ము. (నిష్క్రమింతురు.)

రంగము:—(రాజవీధిలో శివశంకరుఁడు ప్రవేశము)

శివ:—(తనలో) ఆహా! ఈవేశ్యలకెంతయిచ్చినను దృప్తిలేదుకదా!

మ. తనకున్, గోరినవెల్ల దెచ్చియిడె నీ ♦ తండంచు నొక్కింతయై
నను జిత్తంబున నెంచకుండనకటా ♦ నన్నట్లునిందించెఁ ద
జ్జననిం బ్రేరణఁ జేసి; యీధరను వే ♦ శ్యల్ దృప్తిఁబొందింప న
వ్వనజాతోద్భవుఁడైన శక్తుఁడగుచున్ ♦ భాసిల్లునే చూడగన్.

ఔరా! ఈసుందరి నాయందెంతయో యనురాగమున్నట్లు నటించుచు నన్నెంత మోసపుచ్చినది. వేశ్యలవర్తనము సంపూర్తిగ నెఱింగినవాడనయ్యు, నా వెలఁది మోహపాశమునఁ గట్టఁబడి విడివడ సమర్థుండనుగాక ద్రవ్యమంతయు ఖర్చుపెట్టితిని. తనరోగమునిమిత్తమై కావలసిన నూరురూప్యములును దెచ్చి యీయకున్నచో రావలదను నభిప్రాయము వృద్ధవేశ్య తనవాక్యములవలన స్పష్టపఱచెను. ఇందులకు సుందరిగూడ యామోదించినట్లేయున్నది. ఈసొమ్ము నాకిప్పుడెట్లు లభ్యమగును! ఏమాయోపాయముచేతనైన భార్యయొద్దనే సంగ్రహింతమన్న దానిగళమున మంగళసూత్రము దప్ప మఱేదియును లేదు దాని పేరనున్న గృహమమ్మమనిగాని, తాకట్టు బెట్టుమనిగాని బలవంతపఱచుట సమంజసమయినపనిగాదు. బ్రిందిమాపున కీయవలయునని చెప్పి తనయొద్దతీసికొన్న నగలమ్మి దుర్వినియోగము జేసితినని యామె గ్రహించి మిగులసంతాపమందుచున్నది. (ఎదుటఁజూచి) అదిగో!

నామిత్రుఁడగు రామారావు వచ్చుచున్నాఁడు. ఈతఁడు నాయవసరము నకైమైన నక్కఱపడునేమో

(రామారావు—ప్రవేశించును.)

శివ:—(రామారావునుజూచి) ఓహో! మిత్రుఁడా! నీవెక్కడను గని పించుటలేదేమి?

రామా:—శివశంకరా! కొన్ని గృహకృత్య సంబంధమైన చిక్కుల లోఁ దగుల్కొనియుంటిని అంతకంటె మఱేమియుఁ గారణము లేదు.

శివ:—నేనే నీకడకిప్పుడు రాఁదలఁచుచుంటిని. వెదుకఁబోయిన తీగయే పదములకు దగిలినట్లు నీవేకనిపించితివి. నీవొక్క సహాయము నాకు నేఁడు సేయక తప్పదు.

రామా:—శివశంకరా! నీకంటె నాకు మిత్రులెవ్వరు. నీవిషయమై యెట్టి కార్యమైనను చేతనయ్యినేని దప్పక సేయుదును.

శివ:—విశేషమైన పనికాదు. నాకు నూరురూప్యములు కావలయును నీ వయ్యది ఋణముగా నొసంగితివేని మరల త్వరలోనే నీ కందఁజేసెదను. అత్యవసరమగుటచే నీకు శ్రమయీయవలసి వచ్చినది.

రామా:—(తనలో) ఈతని విషయమంతయు నాకుఁ దెలియుచునే యున్నది. ఉన్నదంతయు ఖర్చుపెట్టి యింకను సుందరితో నాఁగులాడవలయునని యున్నది. మొన్న భార్య వస్తువులను గూడ విక్రయించినాడఁట (ప్రకాశముగ) మిత్రమా! ఎన్న డును నొరులనడిగి యెఱింగిన వాడవుకావు. కొన్ని చిక్కులు నాకుఁగలుగుటంజేసి నాయొద్దనున్న సొమ్మంతయు ఖర్చుచేసితిని

నీకది యొసంగలేనందుల కెంతయు విచారముగనున్నది. నన్ను గూర్చి మఱియొక విధముగ భావింపక మన్నింపుము.


శివ:—(తనలో) ఈ కాలమున నీ మిత్రులందఱును ద్రవ్యమున్నంత వఱకును జేరువారే తనకు వలసినప్పుడెల్లఁ గావలసిన సొమ్మిచ్చితినని యైన భావించి కృతజ్ఞతఁజూపక యీతఁడిట్లు జెప్పినాడు. ఛీ! విశ్వాసశూన్యులగు నీమిత్రులం జేరి కన్నుమిన్ను గానక యిచ్చవచ్చినట్లు ధనవ్యయము జేసినందులకు నన్ను నేనే నిందించుకొన వలయును (ప్రకాశముగా) రామారాయా! నీవిట్లు జెప్పుదువని నేను మొదటనే తలంచితిని. కాని యిమ్మ ఆపదలెప్పుడును గాపురము సేయవు.

రామా: నీవు కినుకబొందకుము నాస్థితి యట్లున్నది. (ఇంచుక యూరకుండి) నే బోయివచ్చెదను.

శివ: — (తనలో) సుందరివిషయ మెట్లున్నను నేడు నా సురాపానమునకే డబ్బు కానిపించుటలేదు. కానిప్పుడు నెమ్మదిగా గృహమునకేగి యీవిషయమై యేదియైన మార్గమునరయ వలయును.

(నిష్క్రమించును.)

ఇది చతుర్థాంకము.



సువర్ణపాత్ర.

పంచమాంకము

రంగము:-(శివశంకరుని గృహమునందు గదిలో—ప్రవేశము శివశంకరుఁడు.)

శివ:—(తనలో) ఔరా! నాస్థితి యెట్లుమాఱినది? ఇట్లగునని కలనైనఁ దలఁచి యుంటినే? సంపద చంచలమనుమాట సత్యమయ్యెను. కాకున్నచో ననవరతంబును మహాభాగ్యంబుతో బహువిధ సౌఖ్యములనందుచుఁ జెలంగిన నేను నేటి కెట్టిగతి నందితిని? ఎన్నడును నొక్క యరకానయిన యాచించి యెఱుంగని నేను నామిత్రులందఱియొద్దకును బోయి యీసమయమున కొంతద్రవ్యమును గూర్చి వారి సహాయ మపేక్షించితిని. ఒక్కరును నాకుఁ దోడ్పడరైరి. విశ్వాసశూన్యులగు వారితో మైత్రిపాటించి నేను మోసపోయితిని.

తే. గీ. ఇంతగతిఁగల్గినను గాని ♦ స్వాంతమింత
యైనది గణికపై విముఖత్వ ♦ మందకుండె

నేమిసేయుదు నింక నే ♦ నెట్లుదాని
జెరుదును దీనికి మంచి ♦ దారియేది ?

ఎంత ప్రయత్నించినను, ద్రవ్య మెచ్చటను లభ్యముకాలేదు. నే ననుదినమును మధుపానము సేయువేళ గూడ సమీపించినది. ముందు దీనివిషయమై యాలోచించ వలయును. (ఆలోచించి) ఇంక దీర్ఘాలోచనము సేయుచుఁ గూరుచున్నందు వలనఁ బ్రయోజనము లేదు. (ఎదుటఁ జూచి) అదిగో! నాభార్య వస్త్రపుఁ బెట్టె తెఱచి యున్నది. ప్రస్తుత మిందుండు దాని విలువగల చీరల గొనిపోయి, సారాదుకాణమువద్ద కుదువంబెట్టి నాయక్కఱఁ దీర్చికొందు గాక.

(ఇటునటుఁ జూచుచు నెమ్మదిగా పెట్టెయొద్దకుఁబోయి తెఱచి)

ఇదిగో! ఇయ్యది నేను వారణాసీ పురమునుండి తెప్పించిన చీరె. దీనివిలువ డెబ్బదియైదు రూపాయలు. పదిరూపాయలైన నాకు రాకుండునా? ఇది దక్షిణాది చీరె. దీనిని సుందరికిచ్చెద. ఇంక నాల సించితినేని, దొడ్డిలోఁ బనిజేసికొనుచున్న నాభార్య వచ్చును. (చీరలను దీసికొని పెట్టె మూతవేయుట మఱచి నిష్క్రమించును.)

సత్య:—(ప్రవేశించి) మూడు నాలుగు దినంబులనుండి, నాథుఁ డేవిషయముననో దీర్ఘాలోచన సేయుచు బెంగగొని యున్నాడు. (ఆలోచించి) కారణ మేముండును? ధనము లేకపోవుటయే విచారము. (పరికించి) ఏమిది! ఇంతకుమున్ను ప్రాణేశ్వరుఁ డిచ్చటనే యుండెనే? చెప్పకుండ నరిగెనేమి? (పెట్టెనుజూచి) ఈపెట్టె నెవ్వరు తెఱచిరి. (సమీపించి) దీనిమూత తీసియున్నది. (పరికించి) ఇందు చీరెలుండవలెనే! గదిలోని కన్య లెవ్వరు వచ్చియుందురు? (ఆలోచించి) ఇది యన్యులుచేసిన పనికాదు, అక్కటా! నా నాథుని చిత్తము తుదకెట్టి దుష్కృ

త్యముల నేయుటకు బొల్పడినది? ప్రాణేశ్వరున కవసరము వచ్చెనని తలంచి నావస్తువుల నొసంగి, సత్ప్రవర్తనయందు దన చిత్తమును నుఱిలించు కొనునని తలంపఁగా, నావస్తువుల విక్రయించి యాధనమును దుర్వినియోగము జేసెను. జన్మమున్నంత వఱకును వేశ్యా సురాపాన పిశాచంబు లీతనిని వదలునట్లు గానిపించదు. ఇంక నే నేమినేయుదును? ఈసురాపాన మెందఱి కొంపలార్చినది? ఎందఱిని దుర్భాషలంజేసి ప్రాణములు దీసినది? ఎందఱి గౌరవంబును బోగొట్టినది. ఈసురాపానపిశాచ మీ భారతవర్షమును నెప్పుడు విడిచిపోవునో కదా! ఓ సంఘ సంస్కరణాభిలాషులారా! మీ రేమినేయుచున్నారు. మద్యపానమేల నిషేధింపరు. ఈవిషయమై పట్టుదలఁ బూని పనిజేసి భారతవర్షము నుద్ధరింపుఁడు. సురాపానముతోఁ బాటు వేశ్యల దుర్వృత్తిఁ గూడ నిరసించి, వారికి సద్బోధగావించి సంసారిణులుగఁ జేసి పుణ్యము గట్టుకొనుఁడు. పవిత్రమైన యీ భారతవర్షమునకే మద్యమువలనను, వేశ్యల వలననే కళంకము వచ్చుచున్నది. మాతృదేశోద్ధారకులగు మీరీ విషయంబులయందు గంకణబద్ధులరై పనినేయుఁడు. (ఇంచుక యూరకుండి) విలువగల చీరెలను నాథుఁడు గొనిపోయినందులకు జింత లేదు; కాని యట్టి మహాభాగ్యముతో దులదూగిన యూత డీవస్త్రములను మధుపానార్థమై వినియోగపఱుచుట లోకులు జూచెద రేమో యని చింతించుచుంటిని.

(ముకుందశాస్త్రి—ప్రవేశము.)

ముకుం:—(తనలో) అక్కటా! నామిత్రుఁడగు శివశంకరున కెట్టిస్థితి వచ్చినది? ఈమాట వినినచో సాధ్వియగు నీసత్యవతి యెంత

చింతించునో కదా! ఇప్పుడు నేనీవార్త యీమెకుఁ జెప్పక పోయినను నింక కొంతసేపటికైనను దెలియక మానదు. కావున నీమెకుఁ జెప్పి, మిత్రునిపై నారోపింపఁబడిన యీనింద బోగొట్టి కారాగృహ విముక్తుడగుటకు బ్రయత్నించెద గాక. (ప్రకాసముగా) అమ్మా! సత్యవతీ!

సత్య:—సోదర సమానులగు ముకుంద శాస్త్రిగారా! దయసేయుఁడు.

ముకుం?—అమ్మా! నీవు నాకు సోదరిసమానవు. శివశంకరుఁడు నా కత్యంత సఖుఁడు. నేనెప్పుడును నాతని శ్రేయమును గోరుచుం దును. నేనాతని కనేకసారులు సదుపదేశమును జేసితిని; గాని నావచనముల వలన వినియోగము లేకపోయెను. (ఇంచుకయూరకుండి) జరిగినదానింగూర్చి యిప్పుడు తలపోసినందువలన లాభము లేదుగాని, ప్రస్తుతమాతనికి సంభవించిన యిక్కట్టునుగూర్చి విచారింపవలయును.

సత్య:—(ఆతురతతో) అన్నగారూ! అదియేమి? ఇంతకుముందే నా మనోహరుఁడు గృహమునుండి వెళ్ళెను.

శివ:—అమ్మా! దైవము శివశంకరుని యెడల యింతుకపరాజ్ఞుఖత్వ మువహించినాఁడు. సుందరియింటికి పోలీసువారు వచ్చి, దానింట నున్న సువర్ణరత్నపతకము నొందుగైకొని యదియెక్కడనుండి దానికివచ్చెనని యడిగిరి శివశంకరుఁడొసంగెనని సుందరిచెప్పగా, నాసమయమున నచ్చటనేయున్న శివశంకరునివారు బంధించు కొని కారాగృహమునకుఁ గొనిపోయిరి.

సత్య:—అయ్యో! ప్రాణేశ్వరా! ఈకర్మమేమి? (తనలో) ద్రవ్యమంతయు నీవువెచ్చించినను నేను విచారింపలేదు. నానగలను గొని

నోయివిక్రయించి యూసొమ్మునసురాపానమునకును, వేశ్యకును నొసంగినను చింతింపలేదు. తుదకునేటి దినమున నింటనుండు పట్టుజీరెలు పోయినను నేడ్వలేదు. నాధా! ఈమధుపానము నిన్నెట్టి దురుద్యోగమున బ్రవర్తింపఁజేసినది. అక్కటా! చౌర్యవృత్తినిగూడ బ్రవేశించినందులకు నేనేమని చింతింతును? భాగ్యమంతయు నడుగంటినను, నీవుసన్మార్గవర్తివై యుండినఁ జూచి సంతోషింపదలంచితిని. (ఇంచుకయూరకుండి) ఇంక నాగుండెను రాయిజేసికొని నిన్నుగూర్చి మఱియేవార్తలను వినకపూర్వమే ప్రాణములఁ బరిత్యజించుట మంచిదిగాఁదోచుచున్నది. (ప్రకాశముగా) అన్నయ్యా! నాహృదయము పాషాణమయినది. ఇంక నేనేమి చేయవలయునో నాకుఁదోచకున్నది. ఈసమయమున నా నాధుని ననుసరించి ద్రవ్యాపేక్షచేఁ దిరిగిన హితులెవ్వరును నడ్డుపడరు. నానాధునివిషమై నేనుపడుచున్న కష్టములన్నియు మీరెఱిఁగియున్నారు మీరు నా నాధుని శ్రేయముఁగోరిన హితులు. మీయందు వాత్సల్యముంచి నానాధుని రక్షించుట కేదయిన మార్గమున్ననరయుఁడు. లేనిచో, నేను భగవత్సాన్నిధ్యమును జేరి సుఖించెదను. ఈసమయమున నేమైన ద్రవ్యము గావలసినచో నాపేరనున్న యీగృహమునమ్మి నాధునివిషయమై వినియోగపఱచెదను. అతనిసేవకంటె నాకుఁగావలసినదేమియును లేదు.

శివ:—

మ. గరితా సాధ్వివటంచు నిన్నుఁ బలుకం ♦ గాఁజెల్లుగాకున్నచో
నిరతంబుల్ మధుపానచిత్తుఁడగుచున్ ♦ విత్తంబు వెచ్చించి సుం

దరులంగూడి చరించు భర్తకయి సం ♦ తాపంబు నీభంగి నే
తరుణీరత్నముబొందు నీకలిని స్వాం ♦ తంబందు యోచింపఁగన్.

సాధ్వీమణీ! నీసత్ప్రవర్తనమే నిన్ను రక్షించుగాక అమ్మా! నీవు విచారించవలదు. నాశక్తినంతయు వినియోగపఱచి యందలి సత్యమరసి మిత్రుండగు శివశంకరుని గారాగృహవిముక్తునిగాఁ జేయుటకుఁ బ్రయత్నించెదను నీవు ధైర్యమున నుండుము.

సత్య:— అన్నయ్యా! నీవు నాపాలిట దైవంబవనినమ్మి యున్నాను.

సీ. శివశంకరుండిట్లు ♦ జేసినాఁడనునట్టి
యపనింద యాతని ♦ నందకుండ
ప్రాణేశ్వరుండట్లు ♦ బంధింపఁబడెనంచు
నెంచినేను మృతిని ♦ గాంచకుండ
వాసికెక్కినమేటి ♦ వంశగౌరవంబారు పే
రులులేకమున్నన ♦ గలియకుండ
నాఁటిబంధువులెల్ల ♦ బాటించి యీమాట
బరిహాసమును జేసి ♦ వగలకుండ

తే. గీ. నీదునఖునిపై వచ్చిన ♦ వాదుబాపి
చెఱనుదప్పింప యత్నింపు ♦ శిష్టచరిత
నీకుఁబుణ్యంబు గలుగును ♦ నిశ్చయముగ
దిక్కులేనట్టి నాకీవ ♦ దిక్కుసుమ్ము.

ముకుం:—సోదరీ! నీవడలకుము మధ్యాహ్నము నెమ్మదిగా మన మీరపురమును గారాగృహము వద్దకుఁబోయి శివశంకరునిఁ జూతము నేపోయివచ్చెద. (నిష్క్రమించును.)

(తెరవాలును)

ఇది పంచమాంకము.



సువర్ణపాత్ర.

షష్ఠాంకము.

రంగము:—[చెఱసాల-విచారములో శివశంకరుఁడు ప్రవేశము]

శి:—(తనలో)

ఉ. భూసురవంశమందు మణి ♦ కైవడి జన్మము నందియున్ దుర
భ్యాసము జేసి మద్యమును ♦ పానముసేయుట యంతఁబోక వే
శ్యాసతిపైన మోహమున ♦ సంపదలన్నియు నేలగల్పి యా
హా! పరివారమెల్ల బడి ♦ హాసముసేయగ నిట్టులైతిగా.

సీ. మతధర్మములనెల్ల ♦ మన్నులోపల గల్పి
సురను సేవించుచు ♦ దిరిగినాఁడ
గౌరవంబంతయుఁ ♦ గానపాల్గావించి
వెలవెలందులఁగూడి ♦ వెలసినాఁడ
పూర్వార్జితంబైన ♦ భూములన్నియు నమ్మి
కడుదరిద్రుఁడనౌచు ♦ గ్రాలినాఁడ
సత్కులోద్భవమైన ♦ జాయచిత్తమునకు
దీఱని దుఃఖంబు ♦ దెచ్చినాఁడ

తే. గీ. చేయవలసిన దుష్కృతుల్ ♦ చేసినాఁడ
నందవలసిన దుఃఖంబు ♦ బందినాఁడ
దుదకు నేటికిరీతిని ♦ దొంగయనుచు
త్రితినినిందఁ బొందగ జెఱం ♦ జిక్కినాఁడ.

అకటా! ఇప్పుడు వచ్చిన యకారణాపరాధ స్థాపనకు నే నేమని వగతును. ఆసువర్ణరత్నపతక మెట్టిదో నే నెన్నడును నెఱుంగను. దాని నాసుందరి కేవిటుఁడిచ్చెనో కదా! ఆవిటు డెట్లుసంగ్రహించి తెచ్చెనో! పోలీసువారువచ్చి దాని నడిగినప్పు డాయపరాధము నాపైనేల స్థాపించెను. తనయెడల ననురాగము వహించి యెంతయో ధనము వెచ్చించితినని యైన దలంపక నన్నుఁ జోరునిగా జేసిన యాసుందరి నేమందును? నన్నెట్లుయిన నిల్లు వెడలనడుపుట కిట్లు నేరమును నాపైఁ జెప్పెను. ఔరా! ఎంతసాహసము.

మ. తలపెల్లప్పుడు నీపయిఁ నిలచుఁ జి ♦ త్తంబందునంచుఁ ముదం
బలరన్ దీయనివాక్యముల్ బలికి, ద్ర ♦ వ్యంబంతయున్ గాంగి; యె
ట్టులో యిల్లున్ వెడలంగఁ జేయగను ♦ నిట్టుల్ మాయలంబన్ను, నీ
వెలవాల్గంటియటంచు నామదిని భా ♦ వింపంగలేదెప్పుడున్.

ఆహా! వేశ్యా వ్యామోహము వలన నిట్టిదికదా సుఖము. చేతులార నేను చౌర్యముచేసి యానగ నేను దానికిఁ దెచ్చి యిచ్చియున్నచో నాకీవిచారమే యుండదు. ధనమున్నంత వఱకును నెమ్మదిగా లాలించి గ్రహించినది. సురాపానమువలనను, నీవేశ్యవలనను సంపూర్తిగఁ జెడినాఁడ. ఇప్పుడు నే నేమనుకొన్న నేమిప్రయోజన మున్నది? నే నట్టి దుష్కార్యము లాచరించుచుండినను, నిసుమంతయుఁ జిత్తమున నలుకఁబూనక నిరంతరము నాశ్రేయ మభిలషించుచు, నాకు

సీతులంగఱపుచు, నాసేవలఁజేయు సంతసించు నాభార్య యీ వార్తవిని యెట్లు బరితాప ముందుచున్నదో కదా!

సీ. కలనైననానామాట ♦ గాదనినచియించి
యెఱుగనియట్టి, ప ♦ ర్వేందువదన
యెట్టిదుష్కృత్యంబు లేనుసల్పినఁగాని
మదినైనరోయని ♦ మగువమిన్న
నాక్షేమము[శ్రాం]త ♦ మీాక్షించు [illegible]ను [illegible]ంచి
నీతులంగఱపెడి ♦ నీరజాక్షి
పతిక౦టెవేఱు దై ♦ వంబులేడని నాకు
సేవలజేసెడి ♦ చిగురుబోడి

తే. గీ. వేశ్యఁ జూపింపబడక యొ ♦ప్పినయరుంధ
తీతలోదరి కీడైన ♦ దివ్యచరిత
యట్టి నాసతినన్‌గూర్చి ♦ యకటయెట్లు
గుందుచున్నదో గద తన ♦ డెందమందు.

(ముకుందశాస్త్రి సత్యవతితో ప్రవేశము)

ముకుంద—(తనలో) అక్కటా! ఎట్టివానికెంత గతిపట్టినది. పురాకృత ప్రారబ్ధ మనుభవింపక తీరదుకదా.

సత్య:—(తనలో)

మ. అకటా బ్రాహ్మణవంశమందు నుదయం ♦ బై; సత్కులాచార
మెంచక మద్యంబునుద్రావి సంతతము వే ♦ శ్యాలోలతన్ జిక్కిజం
కక ద్రవ్యంబును వెచ్చబెట్టి తుదకీ ♦ కారాగృహంబందు నే
టికిఁ జోరుండనిగూడ సజ్జనులు బా ♦ టింపంగనేఁ జిక్కితిన్.

నాథుని కెట్టికష్టము వాటిల్లినది.

శివ:—(పరికించి తనలో) నిరంతరము నాశ్రేయముగోరు చుండు మిత్రుండగు ముకుందశాస్త్రియు, నాభార్యయు నన్నరయుటకు వచ్చుచున్నారు. అక్కటా! నాభార్య మొగమెట్లు జూతును. మిత్రునితో నెట్లుమాట్లాడుదును. వీరు నిశ్చయముగ నేనట్టి చౌర్యముచేసి యుందునని యే తలంతురుకదా!

సత్య:—(సమీపించి) హా! నాథా! నీకీగతి సంభవించుటేమి! సంతాపవార్థియందు నన్నుముంచి నీవిట్లుండుట తగునే?

శివ:— (భార్యనుజూచి)

ఉ. చెప్పితివీవు దుష్క్రియల ♦ జేయుట మానుమటంచు నాకు నీ
చెప్పినవాక్యముల్ చెవిని ♦ జేర్పక సంతతమున్ జరించుటన్
ముప్పొనగూడెనాకు; జగ ♦ మున్గని చోరుడనంగ నేడు నే
నిప్పగిదిన్ జెఱంబడితి ♦ నేమనువాడ దలోదరీమణీ.

ముకుం:— మిత్రమా!

శివ:— సఖుడా! ముకుందశాస్త్రీ!

చ. పరమహితుండవీవు పలు ♦ భంగుల నాదగునేమమే నిరం
తరమునుగోరుచుండి ధన ♦ తామరసేక్షణగూడి యుంట దు
స్తరకలుషంబటంచును హి ♦ తంబును జెప్పితివీవు దానినే
నరయక వేశ్యమూలమున ♦ నైతినినీగతి మిత్రరత్నమా.

నీవెన్ని యక్షరములు జెప్పితివో యన్నియు జరిగినవి నీహితోపదేశము దృణీకరించినందులకు ఫలమనుభవించినాను. నాపూర్వార్జితంబైన సంపదలును బోయినందులకు విచారింపను. గణికావ్యామోహమాది దుష్కృత్యంబుల దగుల్కొని గౌరవంబంతయు బోగొట్టి కొనినందులకు దుఃఖింపను నిరంతర మదీయచరణ సంసేవాసక్తయు,

సాధ్వియునగు నాభార్యను నిరాదరించుచు నామెకు వగపుగూర్చి నందులకుఁగూడ జింతింపను కాని యకారణముగ సువర్ణరత్నపతకము దొంగిలించినది నేనేయని నన్నిందు బంధించినందులకు మాత్రము వగచు చుంటిని.

ముకుం:—మిత్రమా! దొంగతనము దాగదుకదా! అదిచేసినవా రెప్పటికైనఁ బట్టువడి తీరెదరు.

శివ:—నేనట్టికార్యము జేసితినని నీవు విశ్వసించితివా?

ముకుం:—

తే. గీ. మద్యమునుద్రావి వేశ్యల ♦ మఱగి ధనము
నంతయును గోలుపడి రిక్త ♦ హస్తుడైన
వాఁడు; తుదకు నిట్టిపనుల ♦ భావమందు
భయముబూనక చేయుచుఁ ♦ బఱగుగాదె.

శివ:—మిత్రమా! నీవుచెప్పిన మాట నిశ్చయమే. కాని యీచౌర్యము నావలన జరిగినదికాదు.

సత్య:—నాధా! ఇందలి నిజమెట్టిదో వచింపుఁడు. నాకు భాగ్యప్రదుఁడును, మీకు సితాంతాప్తుఁడును నగు నీ ముకుందశాస్త్రి మనకీసమయమున దోడ్పడును.

శివ:—నారీమణీ! విత్తమంతయు సురాపానమునకును, సుందరికిని వెచ్చఁబెట్టి, చేతనైన నొక కాసైనలేకపోయినను సుందరిపై మోహమును మాత్రము విడువజాలక దానిగృహంబుననుండఁగా, బోలీసువారువచ్చి దానిల్లు వెదకి, పేటియందున్న యొక సువర్ణరత్నపదకమును దీసికొని యది యెక్కడనుండి నీకులభించెనని దానినడిగిరి. శివశంకరుఁడిచ్చెనని సుందరివారికిఁ

జెప్పినంతనే వారునన్ను బంధించి తెచ్చిరి. ఇంతకుదప్ప నేనా వస్తువువిషయమై యేమియు నెఱుంగను.

ముకుం:—మిత్రమా ! వేశ్యలెంతకైనను జాలుదురు. ఆవస్తువు దాని కెవ్వరో సామాన్యవిటు డొక్కడెక్కడనో దొంగిలించి తెచ్చి యిచ్చియుండును. నిన్నొట్లయునని ల్లువెడల నడుపుట కిట్లుజేసినది. కానిమ్ము. ఇప్పుడు విచారించినందువలన బ్రయోజనమేమియు నులేదు. నేను నిన్ను "జామీను" పై విడుదలచేయించి, యొక న్యాయవాదిని నీపక్షమున నేర్పరచి న్యాయస్థానమునవాదింపం జేసెదను. నీవు విచారించక ధైర్యమూననుండుము.

శివ:—ముకుందశాస్త్రీ ! నీతో నేమని చెప్పుటకును సిగ్గగుచున్నది.

ముకుం:—శివశంకరా ! నీవు గావిషయమై సందియ మొందం బనిలేదు. నాశక్తివంచనములేకుండ, నీకీయపరాధదోష మంటకుండనుం డునట్లు బ్రయత్నించెదను.

సత్య:—అన్నయ్యా ! అన్నిటికిని నీవేయుంటివి.

శివ: —రమణీ ! నీవు గాస్థితికి వగచుచు నిద్రాహారములు మానియుం డవలదు. ఎవరిదుష్కర్మను వారనుభవింపవలయును.

సత్య:—నాథా ! నీవు చెఱనుండి యీవలకువచ్చువరకును నాకునిద్ర హారముతో నేమిపని.

(పోలీసు-భటుండు-ప్రవేశించును.)

పో-భ —అయ్యా! మీరిక్కడనింక మాటలాడుచుండ వలనుపడదు కారాగృహరక్షకాధికారి వచ్చుచున్నాడు.

శివ: —ముకుందశాస్త్రీ ! పోయిరమ్ము.

సత్య:—నాథా ! పోయివచ్చెదను. (నిష్క్రమింతురు)

(తెర వాలును)

రంగము: — (రాజవీథి:-ప్రవేశము:-సూర్యనారాయణ)

సూర్య:—(తనలో) అకటకటా! నాస్థితికి నేనేమని వగతును? ఆసుందరి యిట్లు జేయునని కలనైనఁ దలంపలేదు.

సీ. వారాంగనను జేరి ♦ బంధువుల్ నిందింప
పరమనీచుండనై ♦ తిరిగినాను
సుందరిఁ గేగంటి ♦ చూపుల నీక్షించి
వెఱ్ఱిమానిసిపోలె ♦ వెలసినాను
చిత్తమెప్పుడు నిన్నె ♦ చేరనంచు నటంచు
బలుకంగ నెంతయు ♦ గులికినాను
కపటానురాగంబు ♦ గాంచజాలక
మోహసాగరమున ♦ మునిఁగినాను

తే. గీ. ద్రవ్యమంతయు దానికి ♦ ధారవోసి
సాటిహితులెల్లరు బరిహా ♦ సంబు జేయ
నకట! తుదకు బొట్టకునింత ♦ యన్నమైన
గాంచనేరని దుర్గతిఁ ♦ గాంచినాను.

నాకుఁ దెలియకుండ నాసుందరి శివశంకరుని జెట్టపట్టి నన్నిల్లు వెడలనడిపినది. ఆ శివశంకరుని యెడల మాత్రము స్థిరచిత్తముతో నుండునా?

తే. గీ. చిక్కినంతవఱకతని ♦ చేతనున్న
ద్రవ్యమంతయు లాగి తు ♦ దకు గృహంబు
నుండి వెడలఁజేయంగ జో ♦ యుండనంగ
బట్టియిచ్చెను వానిని ♦ బాపచరిత.

నిశ్చయముగా శివశంకరుఁడా వస్తువునిమయమై చౌర్యము జేసెనని తలంపను పాపసాత్ముఁడుకూడ తుదకు నాస్థితికెవచ్చెను. పాపము ఏది యెట్లయినను నీకనిపై మోహఁబడిన నేరమేమగునోకదా! ఈవిచారణజరుగుట నేడేకదా! ఆహా! వేశ్యల మూలమున నెన్నెన్ని కొంపలు మాసిపోయినవి. సమస్తధర్మాధర్మవిచారణ దక్షులును, సకలశాస్త్రపారంగతులునునైనవారే వేశ్యావ్యామోహమునబడి లోక నిందకు బాలగుచుండరికదా! ఈ వేశ్యలయందుండు వ్యభిచారవృత్తి మాన్పించి వారికి సద్వృత్తినలవడఁజేయు మహనీయులగు సంఘ సంస్కరణపరాయణు లేమూలనుండిరోకదా! ఓ వేశ్యాభుజంగులారా!

సీ. అగ్నిసాక్షిగఁ గొన్న ♦ యతివలింటను నుండ
బణ్యాంగనలజేరు ♦ పాపులార
వారకాంతలపొందు ♦ పరమమోక్షమటంచు
నెంచిచరించెడు ♦ హీనులార
మాయవేశ్యలతీయ ♦ మాటల కుబ్బి త
బ్బిబ్బుజెందెడియవి ♦ వేకులార
వెలవెలందులకల్ల ♦ ప్రేమకునాశించి
కుక్కలై తిరిగెడు ♦ కూళలార
తే. గీ. యింకనైనను మీరలా ♦ వంకబోక
యుండుడీయని ప్రార్థింతు ♦ నొప్పుమీఱ
భోగకాంతలనమ్మియే ♦ జోగినైతి
గానవచియించినాడను ♦ దీనివినుఁడు.

(పోలిసెట్టి—ప్రవేశము.)

పోలి:—(సూర్యనారాయణను జూచి) ఏవి ఎండోయి సూర్యనారా యణగారు మహా శీకలేస్తున్నారు.

సూర్య:—ఏమియున్నది! నీకింకను ననుభవములోనికి రాలేదు. ఆకారణముచేత, సుందరిని పట్టుకొని వదలక యున్నావు.

పోలి:—అదేమిటంటోయి. సరసాలు.

సూర్య:—నీవు దాచినను దాగునా? నెమ్మదిగానీవు సుందరివలలోన బడినావు. నాకును శివశంకరునకును నెట్టిగతి బట్టినదో, నీకు నదియే కొన్ని దినములలో ప్రాప్తించును. ఇంకనైనను నీవా గృహముచాయను బోవకయుండుము. (ఇంచుక యూరకుండి) ఇప్పుడు నీవెక్కడినుండి వచ్చుచున్నావు.

పోలి!—కోర్టుకాడనుంచి. ఈవాళ శివశంకరుడుగారి కేసు వాయిదాగా!

సూర్య:—న్యాయం భగవంతుడు పాలించడూ! ఎవరో గిట్టనివాళ్ళు ఆవస్తువ ఆయన మెత్తుకొని పోయినాడంటే సరా. జడ్జీగారు కేసు కొట్టేశారు.

సూర్య:—పాపము. అకారణనిందమాత్రము భరింపవలసి వచ్చినది. పోనిమ్ము కృతార్థుడైనాడు.

పోలి:—సరేగాని, సుందరియింటికి కిచ్చాలనాడిన బాపతు బాకీ ఫయిసలు చేయించావు కావయ్యా మొత్తానికి.

సూర్య:—ఇంకను నన్నేలపీకించెదవు? సుందరినే నీయధీనము జేసితిని.

పోలి:—(తనలో) సుందరి యింటికి నేను వెళ్ళుచున్నానని అందరికీ తెలిసిపోయింది. శివశంకరుడి సంగతిలో ఆయుండే చాలా అన్యాయం చేసిందని అందరూ అనుకొంటున్నారు. నాకళ్ళ ముందు దానింటికివెళ్ళిన వాళ్లు యిద్దరు నన్నాసు పైనారు. ఇంక నేను నింపాదిగా వొత్తిగిలాలి. బోగవాళ్ళతో స్నేహాం

అల్లరిపాలుకే. ఛీ! యాభ్రాసిముండలతో, యేదో దుకాణం మీద కూర్చుని వెచ్చాలు అమ్ముకొనే నాకు స్నేహమేవిటి? (ప్రకాశము) సూర్యనారాయణగారూ! మీరెందాక వెళ్ళుతున్నారు. నాకు పనివుంది.

సూర్య:—నేనును మీకొట్టుమీదుగనే పోవలయును రమ్ము.

(నిష్క్రమింతురు.)

రంగము:—[శివశంకరుని గృహము:—శయ్యాతలమున శివశంకరుడు ప్రవేశము.]

శివ:—(తనలో) భగవత్కృపవలన సుందరి నాపై మోపిన నేరస్థాపనము నాపై నుండి తప్పిపోయినను, సత్కులప్రసూతుండనై యిట్టి దుష్కార్యము లాచరించి నిందలనంది, పెద్దలార్జించి యిచ్చిన ద్రవ్యమంతయును, సురాపానమునకును, వేశ్యలకును వెచ్చపెట్టి తుదకు రిక్తహస్తుండనైన నేను జగమున దల యెత్తి యెట్లు బ్రతుకజాలుదును? ఈ హేయపుబ్రతుకు కన్న మరణమే మంచిది. ఇంక నే నీవిషయమున నాలోచింపనేల? (జేబులోనుండి యొక పొట్లముదీసి) అనాయాస మరణమునకు, దగిన విషమును దెచ్చుకొంటిని. (ఎదుటజూచి) అదిగో! నాభార్య సంపూర్ణ నిద్రావస్థనున్నది. ఈమె మేల్కాంచిన చో నాయుద్యమమునకు భంగము గలుగును. కావున నన్యాలోచనములు మదిం బెట్టుకొనక శీఘ్రముగ నీ యౌషధమును నీటం గలిపి పుచ్చుకొందుగాక.

(గ్లాసున నీరుబోసి యందు మందువైచి సత్యవతిని(జూచి) సతీమణీ! "సాధ్వి" యను పేరు నీకే తగియున్నది. నే నెట్టి

దుష్కార్యము లాచరించుచుండినను, నాయందుఁ బరమానురాగవై మెలంగుచు, మదీయ చరణ దాస్యము సేయుచుఁ గృతార్థవైతివి. నేనే నీయెడల నిరాదర భావమువహించి పాపమార్జించితిని.

శా. శ్రీరంజిల్లెడి గొప్పవంశమున వా ♦ సిన్ జన్మముంగాంచి, యిం
పారన్ నాకు..............................
యారూఢిన్ బరిచర్యఁజేసితివి యా ♦ హా! నీకునున్నాకునున్
దీరెంబో ఋణమీదినంబునకుఁ ద ♦ న్వీ! నేను నిర్భాగ్యుఁడన్.

సాధ్వీమణీ! నేను జేసినయకార్యములకు నాపైఁబడిన నింద మోపఁజాలక నిన్ను విడిచి దివంబలంకరించుచున్నాను. నీవు నాకొనర్చిన మేలును నే నెన్నిజన్మములకయినను దీర్పజాలను. అకారణముగ గారాగృహమునఁబడ, నా మిత్రుండగు ముకుందశాస్త్రిని బ్రతిమాలుకొని నన్ను విముక్తునిఁ జేయుంచుటకు యత్నించితివి. (చేత విషము బట్టుకొని యాలోచించుచుండును.)

సత్య:—(లేచి) నాథా!

శివ:—(తొందరపడి చేతిలోగ్లాసు క్రిందపడవేయును)

సత్య:—నాథా! ఏమిది. (చూచి) ఈకాచపాత్రయేమి? మద్యమా యేమి! (కాదు పరికించి) కాదు. కాదు. విషమువు.

శివ:—రమణీ! ఇంక నన్ను వారింపకుము. నాకీబ్రతుకుపై రోతవుట్టినది. ఇదినీవు మద్యముగా భావించితివి గావున, నిశ్చయము జెప్పుచుంటిని నేను స్వర్గపురప్రయాణమునకుఁ బ్రయత్నము సేయుచుంటిని.

సత్య:—హా! నాథా! ఎంతదారుణకార్యము సేయఁదలంచితిరి. ఈదుర్భాగ్యురాలికట్టి చింతగూడ నూర్పదలంచితిరా? నేనీ సమయ

ముగ మేల్కొనకయుంటినేని, నాకొంప గూలియేయుండును గదా! ఇంత సాహసకార్యము సేయుటకు మీకేల బుద్ధిపొడమెను?

శివ:—ఇట్టి నిందంబొంది జీవించుటయే కష్టము. ఇంతవఱకును మహాభాగ్యములతో దులదూగిన నేనిట్టి దారిద్ర్యమునుబొంది యెట్లు జీవింపగలను?

సత్య:—ఇదియా మీకుం గల్గినచింత! ప్రాణేశ్వరా! జరిగినదానికై విచారింపవలదు. మీరుమద్యపానమునకుపయోగించుటకు జేయించిన సువర్ణపాత్ర నాయొద్దనున్నది.

శివ:— ఏమీ! సువర్ణపాత్రయా! అది యెవ్వరో యపహరించిరిగదా?

సత్య:—నాథా! మీదుర్గుణముమాన్పుటకు నేనే హరించితిని (పెట్టెనుండి తీసియిచ్చును.)

శివ:—రమణీ! ఇది యెక్కటి మిగిలినదా!

సత్య:—నాథా! గతించిన విషయమును గూర్చి విచారింపవలదు. ఈ సువర్ణపాత్రవలనవచ్చు ధనమువలన మీరొక సద్వ్యాపారమును జేసి ధనము జేయవచ్చును. ఇప్పుడైనను నాపేరనున్నది మీయదియని భావింపుడు. మనకావంతయు గొఱంతయుండదు. మీ పదసేవజేయుచు నేను కృతార్థురాలనయ్యెదను.

శివ:—(సువర్ణపాత్రందీసుకొని) హా! సురాపానమా! నీవెంతచేసితివి?

సీ. విత్తంబు నాశింప ♦ వెనువెంటదిరిగెడు
కుమతులతో మైత్రి ♦ కూర్చినావు
పెద్దలార్జించిన ♦ విత్తమంతయు క్రమ
క్రమముగా జోఁజేసి ♦ గ్రాలినావు

అగ్నిసాక్షిగఁగొన్న ♦ యర్థాంగి వగవంగ
వేశ్యపాల్గావించి ♦ వెలసినావు
నిజకులాచారంబు ♦ నీరుగా గావించి
మర్యాదనంతయు ♦ మాపినావు
తే. గీ. చేయవలసిన పనులన్ని ♦ చేసినావు
లేనిపోని నిందలను గ ♦ ల్పించినావు
భళిర! మద్యమా యేమంచుఁ ♦ బలుకువాడ
నిన్ను దరిజేర్చవచ్చునే ♦ నిజము దలఁప.

సత్య:—నాథా! ఇంకదీనికై విచారింపకుఁడు. పశ్చాత్తాప చిత్తులగు భగవంతుఁడు మిమ్మనుగ్రహింపఁ గలఁడు

శివ:—సాధ్వీ నాచిత్తమును మరణోద్యోగమునుండిగూడఁ దప్పించితివి దర్వినియోగము సేయుటకు జేయించి పోయినదని దలంపఁబడి నీచేతదాచబడిన యానువర్ణపాత్రియే మనజీవనోపాధికి మార్గముగు గాక! సురాపానమున కలవాటుపడిన వాడును, వేశ్యలను మఱగినవాడును నిట్టిస్థితికే వత్తురుగదా! ఓ సంఘ సంస్కరణపరాయణులారా! ఈ మద్యపానము జనులచే మానిపించుటకు మీరు యత్నింపుఁడు. దీనివలన నెన్నిగృహములు మన్నులోఁగలిసినవి? ఎందఱు హృద్రోగముల పాలై నశించిరి. ఎందఱి గౌరవంబడుగంటినది.

సీ. పరమాత్మజూడంగ ♦ సురనుసేవించుటే
మార్గంబనుచు బల్కు ♦ మహితులార
దీనిసేవించిన ♦ జ్ఞానినై యొప్పునం
చును వేడ్క వచియించు ♦ జనములార

పోరాటములయందు ♦ బాహుసంబిడి యిచ్చు
నని చెప్పుచుండెడు ♦ యనఘులార
చిత్తంబుజలియింప ♦ జేయక సంతోష
మనుభూత్సునని పల్కు ♦ పుణ్యులార

తే. గీ. దీనిచేఁగనుగౌరవ ♦ హానియును ధన
హానియును బ్రాణహానియు ♦ నగుటనిజము
ననుభవముమీఁదఁ జెప్పితి ♦ నార్యులార
వలదు మద్యపానము సేయ ♦ వలదు వలదు.

(భార్యంజూచి) సతీ! ఇప్పటికినేను పశ్చాత్తాప చిత్తుండనైతి. ఇంక నీ సువర్ణపాత్రపైవచ్చు ధనమున నేవయూశ్రిగడపుచు భగవంతుని నమ్మియుందుము. ఇంకనేమికావలయును.

సత్య: — నాథా! నీవు పశ్చాత్తాప చిత్తుండవైతివి. ఇంక నాకేమి కావలయును. అయిన నిట్లుగుగాక!

తే. గీ. వేశ్యసంఘుంబు నిర్భాగ్య ♦ వృత్తివిడచి
కలితధర్మమార్గంబును ♦ గాంత్రుగాక
మానవుల బీల్చు నీసురా ♦ పానమెలమి
యవనిమూఁడుపేరును లేక ♦ యలరుగాక!

(నిష్క్రమింతురు.)

సంపూర్ణము.

సంపూర్ణ భారతము.

(గ్రంథకర్త శ్రీమాన్ [illegible] రామకృష్ణారావు [illegible] గారి [illegible] ప్రామాణికముగ [illegible] [illegible] [illegible].

[illegible] [illegible] గలవు.

మహాభారత [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వ్రాయబడిన [illegible]

[illegible] [illegible] 1—0—0 మాత్రమే.

శ్రీమదాంధ్ర భాగవతము.

[illegible] [illegible] [illegible] 1—0—0.

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

ప్రకాశకులు — శ్రీరామకృష్ణ బుక్‌డిపో,

[illegible]

[illegible]

[illegible]	1.4.0
[illegible]	1.1.0
[illegible]	1.4.0
[illegible]	1.4.0
[illegible]	1.0.0
[illegible]	1.0.0
[illegible]	1.0.0
[illegible]	1.2.0
[illegible]	1.0.0
[illegible]	1.4.0
[illegible]	1.0.0
[illegible]	1.1.0
[illegible]	0.12.0
[illegible]	0.12.0
[illegible]	0.12.0
[illegible]	0.12.0
[illegible]	0.12.0
[illegible]	0.12.0
[illegible]	0.12.0

ప్రబంధములు

[illegible]	8.0
[illegible]	0.8.0
[illegible]	0.12.0
[illegible] / [illegible]	0.8.0
[illegible]	0.4.0

[illegible] శ్రీ [illegible]	1.0.0
[illegible]	0.5.0
[illegible]	0.3.0
[illegible] శ్రీ [illegible]	0.12.0

నవలలు

[illegible]	1.2.0
[illegible]	1.0.0
[illegible]	1.0.0
[illegible]	1.0.0
[illegible]	0.12.0
[illegible]	1.4.0
[illegible]	0.12.0
శ్రీ [illegible]	0.10.0
[illegible]	1.0.0
[illegible]	1.0.0
[illegible]	0.10.0

హాస్యరస ప్రహసనములు

[illegible]	0.1.0
[illegible]	0.1.0
[illegible]	0.1.0
[illegible]	0.1.0
[illegible]	0.1.6
[illegible]	0.2.0
[illegible]	0.1.0
[illegible]	0.1.6
[illegible]	0.1.6
[illegible]	0.1.0

వలయువారు:—

శ్రీరామకృష్ణా బుక్కు డిపో,

ఏలూరు కృష్ణాజిల్లా.